www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745


# ప్రజా వినికిడి


మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -204 సోమవారం 27 అక్టోబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts



విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545


# ముంచుకొస్తోన్న 'మొంథా'



## ఏపీలోని 7 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ

**బంగాళాఖాతంలో బలపడిన తీవ్ర వాయుగుండం**

**మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలర్ట్ హెచ్చరికలు**

**అక్టోబర్ 28న కాకినాడ వద్ద తీరం దాటనున్న మొంథా తుపాను**

**తీరం దాటే సమయంలో గంటకు 110 కి.మీ వేగంతో గాలులు**

**మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారుల సూచన**

అమరావతి, **అక్టోబర్, 26,ప్రజావినికిడి:** బంగాళాఖాతంలో ఏర్పడిన 'మొంథా' తుపాను ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ రేపు (అక్టోబర్ 27) రాష్ట్రంలోని ఏడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పొట్టిశ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. రాష్ట్రంలోని మరో 16 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప, నంద్యాల, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, తూర్పు గోదావరి, అల్లూరి, అనకాపల్లి, విశాఖపట్నం, పార్వతీపురం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. శ్రీ సత్యసాయి, అనంతపురం, కర్నూలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించారు. ఈ జిల్లాల్లోనూ భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.

మిగతా 2లో.

# మొంథాను ఎదుర్కొందాం

**మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తీవ్ర ప్రభావం**

**ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి**


**ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలి**

**ప్రజలకు ముందస్తు హెచ్చరికలు పంపాలి**

**ప్రతి విభాగం సమన్వయం చేసుకోవాలి**

**సీఎం చంద్రబాబు నిర్దేశం... టెలీకాన్ఫరెన్స్**

2లో.



# భారత్-ఆసియాన్ బంధం దృఢమైనది

**వర్చువల్ ప్రసంగంలో మోడీ**

2లో.





# జూబ్లీహిల్స్‌లో ప్రచారానికి సీఎం రేవంత్

**రేపు యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సభ**

**30, 31న.. నవంబరు 4, 5 తేదీల్లో రోడ్‌షోలు!**

**ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



హైదరాబాద్, **అక్టోబర్, 26,ప్రజావినికిడి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపించే బాధ్యతను భుజాన వేసుకున్న ఆయన.. స్వయంగా ప్రచారంలోకి దిగుతున్నారు.

మిగతా 2లో.

# నక్సల్ ఉద్యమానికి మరో ఎదురుదెబ్బ...

**లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు**



**దేశంలో మావోయిజం అంతం అవుతోందన్న ప్రధాని మోదీ**

**అదే రోజు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు**

**లొంగిపోయిన వారిలో కీలక డివిజన్ కమిటీ సభ్యులు**

**ఏకే-47 సహా 18 అత్యాధునిక ఆయుధాల అప్పగింత**

**ప్రభుత్వ 'పూనా మర్గం' పునరావాస విధానం సత్ఫలితాలు**

2లో.

# ప్రైవేట్ బస్సులంటేనే జంకుతున్న జనం..

## కర్నూలు బస్సు ప్రమాదం ఎఫెక్ట్.. ఆర్టీసీకి పెరిగిన ఆదరణ

- కర్నూలు బస్సు ప్రమాదంతో భారీగా తగ్గిన ప్రైవేట్ టికెట్ ధరలు
- పలువురు టికెట్లు రద్దు.. బోసిపోయిన బుకింగ్ కౌంటర్లు
- డ్రైవర్లను ఆరా తీస్తూ, జాగ్రత్తగా నడపాలని ప్రయాణికుల విజ్ఞప్తి
- 'సురక్షిత ప్రయాణం' అంటూ టీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక ప్రచారం

హైదరాబాద్, **అక్టోబర్, 26,ప్రజావినికిడి:** కర్నూలు జిల్లాలో వేమూరి కావేరి ట్రావెల్స్‌కు చెందిన బస్సు దగ్ధమైన ఘటన ప్రైవేట్ ట్రావెల్స్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ దుర్ఘటన భయంతో ప్రయాణికులు ప్రైవేట్ బస్సుల వైపు చూసేందుకే జంకుతున్నారు. హైదరాబాద్ నుంచి ఏపీ, బెంగళూరు, ఇతర ప్రాంతాలకు వెళ్లే సర్వీసుల టికెట్ ధరలు ఒక్కసారిగా పడిపోయాయి.



మిగతా 2లో.



# వైసీపీ రాష్ట్రవ్యాప్త ఆందోళనలు వాయిదా

**బంగాళాఖాతంలో మొంథా తుపాను**

**అక్టోబర్ 28న జరగాల్సిన వైసీపీ ర్యాలీలు నవంబర్ 4కి మార్పు**

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన వైఎస్ జగన్**

అమరావతి, **అక్టోబర్, 26,ప్రజావినికిడి:** బంగాళాఖాతంలో 'మొంథా' తుపాను కారణంగా వైసీపీ తన రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమాలను వాయిదా వేసింది. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అక్టోబర్ 28న తలపెట్టిన నిరసన ర్యాలీలను నవంబర్ 4వ తేదీన నిర్వహించనున్నట్లు పార్టీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది

మిగతా 2లో.

# బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం...

**సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల**



2లో.

# సమాజానికి ప్రమాదకరంగా వైసీపీ 'బ్లూ బ్యాచ్'

- వైసీపీ అనుబంధ సోషల్ మీడియాపై మంత్రి లోకేశ్ తీవ్ర విమర్శలు
- పక్క రాష్ట్రం వీడియోను అరకులో జరిగిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం



అమరావతి, **అక్టోబర్, 26,ప్రజావినికిడి:** ఓ అంశంలో సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పొరుగు రాష్ట్రంలోని ఒక గురుకుల పాఠశాలలో 2023లో జరిగిన ఘటనకు సంబంధించిన వీడియోను,

మిగతా 2లో.

# రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన

**రాష్ట్రాన్ని దోచుకుంటున్న రేవంత్‌రెడ్డి కుటుంబం, మంత్రులు: కేటీఆర్**

హైదరాబాద్, **అక్టోబర్, 26,ప్రజావినికిడి:** రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన నడుస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబం, మంత్రులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో హొటల్స్ యూనియన్ కార్మిక నాయకులు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బ్రతుకుదెరువు కోసం హైదరాబాద్‌కు వచ్చిన కార్మికులను బీఆర్ఎస్ ఎటువంటి ఇబ్బంది కలిగించలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి ఓఎస్డీ తుపాకీతో బెదిరించారని మంత్రి ఇంటికి పోలీసులు వెళ్లారని.. ఆ సమయంలో మంత్రి కూతురు బయటకు వచ్చి తుపాకీ ఇచ్చిందే రేవంత్‌రెడ్డి అని చెప్పారని అన్నారు. మంత్రి భర్తే తుపాకీ ఇచ్చారని పోలీసులు అంటున్నారని చెప్పారు.



మిగతా 2లో.

# ముంచుకొస్తోన్న మొంథా

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం మరింత బలపడి పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతోంది. ఇది రాబోయే 24 గంటల్లో 'మొంథా' తుపానుగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. ప్రస్తుతం ఈ వాయుగుండం కాకినాడకు ఆగ్నేయంగా 830 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది.

ఈ తుపాను అక్టోబర్ 28వ తేదీ సాయంత్రం లేదా రాత్రి సమయంలో మచిలీపట్నం, కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, గరిష్ఠంగా గాలి వేగం 110 కిలోమీటర్లకు చేరుకోవచ్చని అధికారులు హెచ్చరించారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.

మొంథా తుఫాన్ రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉండటంతో అధికార యంత్రాంగాన్ని సీఎం చంద్రబాబు అప్రమత్తం చేశారు. ఈనెల 27, 28, 29తేదీల్లో తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, తీవ్రమైన గాలులు వీస్తాయని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో ఆదివారం అధికారులతో సీఎం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వాయుగుండం 28నాటికి తీవ్ర తుఫాన్‌గా మారుతుందని, ఈ సమయంలో ఎక్కడా, ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు నిర్దేశించారు. మొంథా తుఫాన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వివిధ జిల్లాలకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని, ప్రతి శాఖ, ప్రతి విభాగం సమన్వయంతో పని చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. తుఫాన్ నుంచి ప్రజల ఆస్తి, ప్రాణ, మౌలిక సదుపాయాల రక్షణకు ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. మచిలీపట్నం నుంచి కాకినాడ వరకు తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసేలా సమాచార వ్యవస్థలు సిద్ధంగా ఉండాలని సీఎం సూచించారు. ఎస్ఎంఎస్ అలెర్ట్స్, సోషల్ మీడియా, ఐవీఆర్ఎస్ కాల్స్, వాట్సాప్‌ల ద్వారా ప్రజలకు ముందస్తు హెచ్చరికలు పంపాలన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తుఫాన్ ప్రభావంపై సమాచారం వేగంగా చేరవేసి, నష్ట నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే తీర ప్రాంత జిల్లాల్లో మొహరించాయన్న సీఎం.. తుఫాన్‌పై ప్రెడిక్టివ్ మోడల్, రియల్ టైమ్ డేటా ఆధారంగా విశ్లేషణ చేస్తున్నామన్నారు. రిజర్వాయర్లు, ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా 27వేల సెల్‌ఫోన్ టవర్లును డీజిల్ జనరేటర్లతో సిద్ధం చేశామని చెప్పారు. విద్యుత్, టెలికం, తాగునీటి సరఫరా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను తక్షణమే సమీపంలోని తుఫాన్ రక్షణ కేంద్రాలకు తరలించి, పునరావాసం కల్పించాలని ఆదేశించారు. తుఫాన్ తీవ్రతను బట్టి విద్యాసంస్థలకు కలెక్టర్లు సెలవులు ప్రకటించాలని సూచించారు. రహదారులు, చెరువులు, కాలువ గట్లు కోతకు గురైతే తక్షణం మరమ్మతులు చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని, చెట్లు కూలిపోయినా, కొమ్మలు విరిగిపడినా వాటిని తొలగించడానికి అవసరమైన క్రేన్లు, జేసీబీలు ప్రతి సబ్ డివిజన్ స్థాయిలో సిద్ధం చేయాలని, డ్రోన్ల ద్వారా సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మరోవైపు పంట నష్టం వివరాలను స్పష్టంగా తెలుసుకునేలా వ్యవసాయ శాఖ, ఆర్టీజీఎస్ వ్యవస్థ సమన్వయంతో పని చేయాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. ఇంకా సముద్రంలోనే ఉన్న 82 మెకనైజ్డ్ పడవలు, 37 మోటరైజ్డ్ పడవలను సురక్షితంగా తీరానికి రప్పించే చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ రక్షణ చర్యలపై ఇప్పటికే 11సార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించామని అధికారులు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు జాతీయ రహదారులపై వాహనాలు సిద్ధం చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 851 జేసీబీలు, క్రేన్లు సిద్ధంగా ఉంచామని వివరించారు.

### ఉద్యానశాఖ డైరెక్టరేట్‌లో హెల్ప్‌లైన్

మొంథా తుఫాన్ నేపథ్యంలో ఉద్యాన రైతుల కోసం గుంటూరులోని డైరెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు ఉద్యానశాఖ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. ఉద్యాన తోటలకు నష్టం జరిగితే సూచనలు, సలహాల కోసం హెల్ప్‌లైన్ నంబరు 0863-2216470లో సంప్రదించాలని కోరారు. అధిక వర్షాల వల్ల పండ్ల తోటలు దెబ్బతినకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాన నీటిని తీసేసి, బూస్టర్ డోస్‌గా శాస్త్రవేత్తల సిఫారసు మేరకు ఎరువులు వేసుకోవాలని సూచించారు. గత వారంలో అధిక వర్షాల కారణంగా 21 జిల్లాల్లో 15 మండలాల్లో 23 గ్రామాల్లో 283 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు.

# ప్రైవేట్ బస్సులంటేనే జంకుతున్న జనం..

(మొదటి పేజీ తరువాయి)

శనివారం ఈ మార్పు స్పష్టంగా కనిపించింది.

ప్రమాదానికి ముందు గురువారం హైదరాబాద్ నుంచి కావలికి రూ. 1800 వసూలు చేసిన కావేరి ట్రావెల్స్, ఘటన తర్వాత అదే టికెట్‌ను రూ. 1100 తగ్గించింది. ఇతర ప్రైవేటు ఆపరేటర్లు సైతం ధరలను తగ్గించారు. సాధారణంగా రూ. 2000 ఉండే హైదరాబాద్-వెల్లూర్ టికెట్‌ను రూ. 1500కే విక్రయించారు. అయినప్పటికీ, వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణించేందుకు ఎవరూ ఆసక్తి చూపలేదు. ఇప్పటికే బుక్ చేసుకున్న వారిలో చాలామంది టికెట్లను రద్దు చేసుకోగా, కొత్త బుకింగ్‌లు దాదాపుగా నిలిచిపోయాయి. దీంతో శనివారం పలు ప్రైవేట్ ట్రావెల్స్ బుకింగ్ కౌంటర్లు ప్రయాణికులు లేక వెలవెలబోయాయి. చాలా బస్సులు సగం సీట్లతోనే సర్వీసులు నడపాల్సి వచ్చింది.

### ప్రయాణికుల్లో పెరిగిన భయాందోళన

కర్నూలు ఘటనతో ప్రయాణికుల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. బస్సులు ఎక్కే ముందు ప్రయాణికులు డ్రైవర్ల గురించి, వారి అనుభవం గురించి నిర్వాహకులను ప్రశ్నిస్తున్నారు. బస్సులో మండే స్వభావం ఉన్న బ్యాటరీలు లేదా ఇతర పార్శిళ్లు ఉన్నాయా అని ఆరా తీస్తున్నారు. బస్సు ఎక్కాక కూడా, "బాబూ.. దయచేసి జాగ్రత్తగా నడపు" అని డ్రైవర్లను వేడుకుంటున్న దృశ్యాలు కనిపించాయి.

మరోవైపు, ప్రైవేట్ ట్రావెల్స్ నిర్వాహకులు కూడా అప్రమత్తమయ్యారు. ఫిట్‌నెస్ సరిగా లేని బస్సులను రోడ్లపైకి తీస్తే అధికారులు సీజ్ చేస్తారనే భయంతో చాలా సర్వీసులను రద్దు చేసుకున్నారు. ప్రయాణికుల లగేజీని, పార్శిళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి వస్తువులను అనుమతించబోమని స్పష్టం చేస్తున్నారు.

### ఆర్టీసీ వైపు ప్రజల మొగ్గు

ప్రైవేట్ బస్సుల్లో భద్రతపై నెలకొన్న అనుమానాలతో ప్రయాణికులు ప్రభుత్వ రంగ ఆర్టీసీ వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ సర్వీసులకు ఆదరణ పెరిగింది. శనివారం బెంగళూరు, విజయవాడ మార్గాల్లో ఆర్టీసీ బస్సుల్లో టికెట్ బుకింగ్‌లు గణనీయంగా పెరిగాయి. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు తెలంగాణ ఆర్టీసీ తమ స్లీపర్ బస్సులను ప్రమోట్ చేస్తోంది. "సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణానికి ఆర్టీసీని ఎంచుకోండి" అంటూ తమ స్లీపర్ బస్సుల ఫొటోలతో 'ఎక్స్'లో ప్రచారం చేస్తోంది.

# నక్సల్ ఉద్యమానికి మరో ఎదురుదెబ్బ.

## లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు

**న్యూఢిల్లీఅక్టోబర్, 26,ప్రజావినికిడి:** దేశంలో మావోయిజం ముగింపు దశకు చేరుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' 127వ ఎపిసోడ్‌లో వ్యాఖ్యానించిన రోజే, ఛత్తీస్‌గఢ్‌లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. కంకేర్ జిల్లాలోని అంతాగఢ్‌లో 21 మంది కీలక మావోయిస్టులు ఆదివారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పూనా మర్గం' పునరావాస విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో ఈ లొంగుబాట్లు పెరుగుతున్నాయి. లొంగిపోయిన వారిలో నలుగురు డివిజన్ వైస్ కమిటీ సభ్యులు (డీవీసీఎం), తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం), ఎనిమిది మంది పార్టీ సభ్యులు ఉన్నారు. వీరిలో 13 మంది మహిళలు ఉండటం గమనార్హం. కేశ్‌కల్ డివిజన్‌లో కీలకమైన డివిజన్ కమిటీ కార్యదర్శి ముఖేష్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. వీరంతా ఏళ్లుగా అంతాగఢ్ ప్రాంతంలో హింసాత్మక ఘటనలకు పాల్పడుతూ క్రియాశీలంగా ఉన్నారు.

ఆదివారం ఉదయం బర్రెబెడ గ్రామం నుంచి పోలీసుల బృందం వీరిని స్థానిక క్యాంపునకు తీసుకొచ్చింది. వీరు తమ వెంట ఏకే-47 రైఫిళ్లు మూడు, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్) నాలుగు, రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఆరు .303 రైఫిల్స్‌తో పాటు మొత్తం 18 అత్యాధునిక ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. వీటి విలువ బ్లాక్ మార్కెట్‌లో రూ. 10 లక్షలకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. సరిగ్గా ఒకరోజు ముందే కమ్టేడా క్యాంపులో 50 మంది నక్సలైట్లు లొంగిపోవడం గమనార్హం. ఈ పరిణామంపై రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ""పూనా మర్గం - పునరుజ్జీవనానికి పునరావాసం' కార్యక్రమం బస్తర్‌లో మావోయిస్టుల ప్రజా వ్యతిరేక సిద్ధాంతాన్ని కూల్చివేసి, శాంతి, అభివృద్ధికి కొత్త శకాన్ని ప్రారంభించింది. మావోయిస్టుల తప్పుడు వాగ్దానాలతో దారితప్పిన యువత ఇప్పుడు అభివృద్ధి బాట పడుతున్నారు. తుపాకులు వీడి అభివృద్ధి వైపు రావడం గొప్ప మార్పు" అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాత్మక మార్గదర్శకత్వంతోనే ఈ మార్పు సాధ్యమైందని సీఎం తెలిపారు. బస్తర్ ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని, మావోయిస్టుల ప్రభావం బలహీనపడిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 'డబుల్ ఇంజిన్' కృషితో 2026 మార్చి 31 నాటికి దేశాన్ని నక్సల్ రహితంగా మార్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్ పోలీసుల గణాంకాల ప్రకారం, ఈ ఏడాది జనవరి 2025 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,200 మందికి పైగా మావోయిస్టులు లొంగిపోయారు. 900కు పైగా ఆయుధాలను అప్పగించారు. మావోయిస్టు సిద్ధాంతాలపై విరక్తి, పెరిగిన భద్రతా బలగాల పట్టు కారణంగానే లొంగుబాట్లు పెరిగాయని అధికారులు విశ్లేషిస్తున్నారు. లొంగిపోయిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, వృత్తి శిక్షణ ఇచ్చి పునరావాసం కల్పించే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది.

# బీహార్ ప్రచారానికి కాంగ్రెస్ సిద్ధం...

## సోనియా, రాహుల్‌తో స్టార్ క్యాంపెయినర్ల జాబితా విడుదల



**న్యూఢిల్లీఅక్టోబర్, 26,ప్రజావినికిడి:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేసింది. తొలి దశ ఎన్నికల కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్లతో కూడిన జాబితాను ఆదివారం విడుదల చేసింది. ఈ జాబితాలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలకు చోటు కల్పించింది. పార్టీ తరఫున ప్రచారం చేయనున్న ప్రముఖులలో కన్హయ్య కుమార్, స్వతంత్ర ఎంపీ పప్పూ యాదవ్ (రాజేష్ రంజన్) కూడా ఉన్నారు. వీరితో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, భూపేష్ బఘేల్, సచిన్ పైలట్, రణ్‌దీప్ సుర్జేవాలా, సయ్యద్ నసీర్ హుస్సేన్ వంటి కీలక నేతలు బిహార్‌లో ప్రచారం నిర్వహించనున్నారు. రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, దిగ్విజయ్ సింగ్, అధిర్ రంజన్ చౌదరి, మీరా కుమార్, తారిఖ్ అన్వర్ కూడా ఈ జాబితాలో ఉన్నారు.

బీహార్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి కృష్ణ అల్లవారపు, పీసీసీ అధ్యక్షుడు రాజేష్ రామ్, సీనియర్ నేతలు గౌరవ్ గొగోయ్, మహమ్మద్ జావేద్, అఖిలేశ్ ప్రసాద్ సింగ్ వంటి స్థానిక నేతలకు కూడా ప్రచార బాధ్యతలు అప్పగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపడతారు. ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు భాగస్వాములుగా ఉన్న 'ఇండియా' కూటమి, తమ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.

## సమాజానికి ప్రమాదకరంగా

# వైసీపీ 'బ్లూ బ్యాచ్'

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా అరకులో జరిగినట్లు చిత్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి ఫేక్ ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలనుకునే శక్తులు సమాజానికి అత్యంత ప్రమాదకరమని ఆయన 'ఎక్స్' ద్వారా హెచ్చరించారు. "తప్పుడు ప్రచారం ఆధారంగా రాజకీయం చేద్దామనుకుంటున్న 'బ్లూ బ్యాచ్' సమాజానికి ప్రమాదకరంగా మారిందనడంలో సందేహం లేదు. పక్క రాష్ట్రంలో ఒక గురుకుల పాఠశాలలో 2023 నాటి పరిస్థితికి సంబంధించిన ఒక వీడియోను తాజాగా అరకు లో జరిగినట్లు ఒక కథనం రాసి వైసీపీ అనుబంధ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

ఇదే వార్తపై, ఇదే వీడియో పై రాష్ట్ర ప్రభుత్వం తరపున 'ఫ్యాక్ట్ చెక్' లో సంపూర్ణ వివరాలతో సమాచారం అందించినా కూడా కొద్ది రోజులు ఊరుకుని మళ్లీ అదే వీడియోతో తాజాగా తప్పుడు ప్రచారం ప్రారంభించారు. ఇలా తరచూ నేరాలకు పాల్పడేవారిని 'హ్యాబిచ్యువల్ అఫెండర్స్' (నేరాలు చేయడానికి అలవాటు పడ్డవారు) అంటారు. అందుకే అది ఒక రాజకీయ పార్టీనా, లేక హ్యాబిచ్యువల్ అఫెండర్స్ ముఠానా అనే అనుమానం వస్తున్నది. ఈ ఫేక్ ప్రచారాన్ని ప్రజలు ఎవరూ కూడా నమ్మవద్దు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవలసిందిగా పోలీసులను వారిని కోరుతున్నాను" అని లోకేశ్ తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.

# భారత్-ఆసియాన్ బంధం దృఢమైనది

## వర్చువల్ ప్రసంగంలో మోడీ

**న్యూఢిల్లీఅక్టోబర్, 26,ప్రజావినికిడి:** ఆగ్నేయాసియా, తూర్పు ఆసియా దేశాలతో సంబంధాలను విస్తరించుకునేందుకు భారత్ అవలంబిస్తున్న యాక్ట్ ఈస్ట్ విధానానికి ఆసియాన్ సదస్సు మూల స్తంభమని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ఆదివారం ప్రారంభమైన ఆసియాన్ సదస్సును ఉద్దేశించి ఆయన వర్చువల్‌గా ప్రసంగిస్తూ భారత్, ఆసియాన్ రెండూ కేవలం వాణిజ్య భాగస్వాములు మాత్రమే కావని, అవి సాంస్కృతిక భాగస్వాములు కూడా అని చెప్పారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్ ఆంక్షలతో ప్రపంచ దేశాలు పలు సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో మోడీ ఈ వ్యాఖ్య చేశారు. 'ప్రపంచ జనాభాలో దాదాపుగా నాలుగో వంతుకు మనం ప్రాతినిధ్యం వహిస్తున్నాం. మనం కేవలం జనాభాను మాత్రమే పంచుకోవడం లేదు. సంస్కృతి, విలువలను కూడా గ్లోబల్ సౌత్‌లో మనం భాగస్వాములం' అని ఆయన అన్నారు. వివిధ అంశాలపై ఆసియాన్ దేశాలు కలసికట్టుగా పనిచేయాలని మోడీ సూచించారు. ఏ విపత్తులో అయినా ఆసియాన్ స్నేహితులకు అండగా ఉంటామని చెప్పారు. అది హెచ్ఏడీఆర్ కావచ్చుబ్లూ ఎకానమీ కావచ్చుసముద్ర భద్రత కావచ్చుభారత్ సహకారం వేగవంతంగా పెరుగుతోందని తెలిపారు. అందుకే తాము 2026ను ఆసియాన్-ఇండియా సముద్ర సహకార సంవత్సరంగా ప్రకటిస్తున్నామని అన్నారు. సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించేందుకు, ప్రజల మధ్య సంబంధాలను పెంచేందుకు కలసికట్టుగా కృషి చేస్తామని చెప్పారు. సదస్సును విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంను మోడీ అభినందించారు. '21వ శతాబ్దం మనదే. భారత్, ఆసియాన్ శతాబ్దమే. ఆసియాన్ కమ్యూనిటీ విజన్-2045, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలు మన మానవాళికి ఉజ్వల భవిష్యత్తును అందిస్తాయని నేను విశ్వసిస్తున్నాను' అని మోడీ తన వర్చువల్ సందేశంలో పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ప్రచారానికి సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ఈ నియోజకవర్గం పరిధిలోని యూస్‌ఫగూడ పోలీసగ్రౌండ్స్‌లో ఈ నెల 28న తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, 24 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డికి అభినందన సభ జరగనుంది. ఆయనతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావునూ సన్మానించనున్నారు. ఆ సభలో.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించనున్నట్లు సమాచారం. అలాగే ఈ నెల 30, 31 తేదీల్లోను మళ్లీ నవంబర్ 4, 5 తేదీల్లోనూ ఆయన రోడ్‌షోలు నిర్వహించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. వీటికి మధ్యలో బిహార్ ఎన్నికల ప్రచారానికీ ఆయన వెళ్లనున్నట్లు చెబుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ 22 నెలల పాలనకు ఈ ఉప ఎన్నిక కొలమానంగా మారడం, ఇక్కడ గెలిస్తే దాని ప్రభావం జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా పడే అవకాశమున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు.

# రాష్ట్రంలో రౌడీషీటర్ల పాలన

(మొదటి పేజీ తరువాయి)

అలీబాబా దొంగల ముఠా లాగా.. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన తయారయిందని కేటీఆర్ విమర్శించారు. లిక్కర్ బాటిళ్ల స్టిక్కర్ కాంట్రాక్టు కోసం సీఎం అల్లుడు, మంత్రి కొడుకు పోటీపడ్డారని.. ఈ వ్యవహారంలో ఎవరికీ చెప్పలేక ఓ ఐఏఎస్ అధికారి రాజీనామా చేశారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నేరచరిత్ర ఉన్న వాళ్లను, బెదిరింపులకు పాల్పడే వాళ్ళను గెలిపిస్తారా...? అని ప్రశ్నించారు. కాగా, జహీరాబాద్ మైనార్టీ గురుకులంలో చదివి వైద్య కళాశాలల్లో సీట్లు సాధించిన ఎంబీబీఎస్ విద్యార్థులను కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావు సత్కరించారు. జహీరాబాద్ గురుకులం నుంచి మాత్రమే 16 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. కాగా, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న అన్ని జిల్లాల కలెక్టరేట్లను ముట్టడించనున్నట్లు బీఆర్ఎసవిద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## వైసీపీ రాష్ట్రవ్యాప్త ఆందోళనలు వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

.ఈ నేపథ్యంలో, తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ విజ్ఞప్తి చేశారు. సహాయక, పునరావాస కార్యక్రమాల్లో స్థానిక ప్రజలకు అండగా నిలవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లకు ఆయన పిలుపునిచ్చారు. మరోవైపు, తుపాను ముంచుకొస్తున్న వేళ రైతుల సంక్షేమం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోర నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు, కర్నూలు, ఒంగోలు జిల్లాల్లో భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వం నుంచి కనీస హెచ్చరికలు గానీ, నివారణ చర్యలు గానీ లేవని ఆయన విమర్శించారు. వరి నాట్లు వేసిన తర్వాత మార్కెట్‌లో తీవ్రమైన యూరియా కొరత ఏర్పడిందని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ఆకస్మిక వర్షాలకు పంట కొట్టుకుపోతుంటే రైతులు నిస్సహాయంగా చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఒక్క నెల్లూరు జిల్లాలోనే 2 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లింది. కర్నూలు, ఒంగోలు పరిసర ప్రాంతాల్లో మరో లక్ష ఎకరాల పంట నీట మునిగింది. అసలు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ మంత్రి ఉన్నారా లేదా రైతులకు జరుగుతున్న నష్టం ఆయనకు తెలుసా?" అని కాకాణి ప్రశ్నించారు. ఇప్పటికే మామిడి, పత్తి రైతులు భారీగా నష్టపోయారని, తాజా వర్షాలతో అదనంగా మరో 50,000 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. మొక్కజొన్న రైతులకు ఎకరాకు రూ.12,000 వరకు నష్టం వాటిల్లిందని, కృష్ణా, గోదావరి డెల్టా రైతులు తుపానుతో తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇంత నష్టం జరుగుతున్నా ప్రభుత్వం నుంచి పరిహారంపై ఎలాంటి ప్రకటన లేదని మండిపడ్డారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
సోమవారం 27 అక్టోబర్ 2025

# తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కు 60 వసంతాలు

**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):**
ఎఐటియుసి అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపుతో 60 వసంతాలుగా పూర్తి కావడం ఎంతో గర్వకారణమని భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,సభ్యులు కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు.ప్రభుత్వ గుర్తింపు డైమండ్ జూబ్లీ ఉత్సవాల సందర్భంగా హిమాయత్ నగర్ లో జరిగిన సమావేశంలో సాంబశివ రావు మాట్లాడుతూ,ప్రభుత్వ రంగంలో ఇంత సుదీర్ఘ కాలం పాటు గుర్తింపు పొందిన యూనియన్ గా ఉండటం దేశంలోనే ప్రథమం అన్నారు. ఇటీవల కాలంలో కొందరు అధికారులు యూనియన్ నాయకులను మినహాయించకుండా బదిలీలు జరిపితే, రాష్ట్ర హైకోర్టు జోక్యం చేసుకొని వాటిని రద్దు చేసి,వారికి రక్షణ కల్పించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జుల్కై 2023 నుండి అమలుకావాల్సిన వేతన సవరణను 44శాతం ఫిట్‌మెంట్‌తో అమలు చేయాలని, ఐదు విడతల కరువు భత్యం విడుదల చేయాలని




ప్రభుత్వాన్ని కోరారు.ప్రధాన కార్యదర్శి పి. ఇందిరా శ్రీలక్ష్మి మాట్లాడుతూ,మహిళ నర్సింగ్ ఆర్డర్లీ లకు ఇస్తున్న అదనపు ఇంటి అద్దె అలవెన్స్ పురుషులకు కూడా చెల్లించాలని, టివివిపిలో క్యాడర్ స్ట్రెంథ్ సవరించేందుకై ఏర్పాటైన ఆడ్మినిస్ట్రేటీవ్ స్టాఫ్ కాలేజీ నివేదికను సవరించాలని,అలాగే అసిస్టెంట్ కమీషనర్ (నర్సింగ్) పోస్ట్ ను తక్షణం భర్తీ చేయాలని కోరారు.సమావేశంలో ట్రేడ్ యూనియన్ బాధ్యులు వి.ఎస్.బోస్, యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వి.వేణు కుమార్,సలహాదారు ఎం.సి.ఎస్.రాజు,ఉప ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసాచారి, ఎస్.శివానంద్, ఉపాధ్యక్షులు పి.నర్సయ్య, పి.స్వాతి, అమృత్‌రావు, వెంకట్రావు, కవిత, కార్యదర్శులు యం.మధుసూదన్ రెడ్డి,పి. సరస్వతి, ఆర్.జగన్ మోహన్ రావు, పి.రామారావు, పి.కిషన్,కోశాధికారి కె. సుశీల నాయకులు శ్రీదేవి,సతీష్ ,విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికలకు ప్రాణవాయువు పాత్రికేయులే..

### జర్నలిజంలో నైతికత అవసరం -డిజిటల్ మీడియాలో విశ్వసనీయత ఉండాలి...

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





**(హైదరాబాద్):అక్టోబర్ 26:**
పత్రికలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైతే... పత్రికలకు పాత్రికేయులు ప్రాణవాయువు అని సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు.పత్రికలు ఎన్ని వచ్చినా, పాత్రికేయులు అందించే జర్నలిజంలో నైతికత లేకపోతే ఆ పత్రికలు మనుగడ సాగించలేవని అన్నారు.ఆదివారం బోయిన్ పల్లిలోని సిక్ విలేజ్ రోడ్ లో సాయి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా,జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక కేంద్ర కార్యాలయాన్ని ఆయన పలువురు ప్రముఖతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, సమాజంలో అలలా వస్తున్న సోషల్ మీడియాలో ప్రింట్ మీడియా కొట్టుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.డిజిటల్



మీడియా పట్ల ప్రజలకు గట్టి నమ్మకం కలిగే విధంగా నిస్వార్థం, నిజాయితీతో కూడిన సేవలందించాలని సూచించారు. జర్నలిజం విలువలను కాపాడటానికి, నిజాయితీ,ఖచ్చితత్వం, నిష్పాక్షికత,ప్రజల పట్ల గౌరవం వంటి నైతిక సూత్రాలను పాటించడం చాలా ముఖ్యమని అన్నారు. వార్తలను సేకరించడంలో, విశ్లేషించడంలో ఈ విలువలకు కట్టుబడి ఉండటం, వార్తా మూలాలను ధృవీకరించుకోవడం, నిష్పాక్షికంగా నివేదించడం, సమాజ సంక్షేమాన్ని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా జర్నలిజం విశ్వసనీయతను కాపాడుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజానికి విలువలతో కూడిన జర్నలిజం అత్యంత అవసరమని, ఆవైపుగా మీడియా సంస్థలు,జర్నలిస్టులు పయనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, ఐజీ రమేష్ రెడ్డి, గజల్ శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు ఉమామహేశ్వర్ రావు,ఏపీ మేధావుల ఫోరం అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,వల్లాల జగన్,జ్యోతి పత్రిక ఎడిటర్ నాంపల్లి శ్రీనివాస్,హైపర్ నెస్ట్ డిజిటల్ మీడియా సీఈఓ వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్.. స్కై వాక్స్.. గేమ్ చేంజర్ కానుందా?

**ప్రజావినికిడి,(హైదరాబాద్):అక్టోబర్ 26,**
తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ రోజురోజుకూ విస్తరిస్తూ, ప్రపంచ శ్రేణి నగరాల సరసన సగర్వంగా నిలుస్తోంది. నగర జనాభా పెరుగుదలతో పాటు, వాహనాల సంఖ్య కూడా అపారంగా పెరగడంతో, రోడ్లపై ట్రాఫిక్ తీవ్ర స్థాయికి చేరింది. ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో ఈ ట్రాఫిక్ భారం కారణంగా పాదచారులు రోడ్డు దాటడం, నడవడం అత్యంత కష్టసాధ్యంగా మారింది. మహిళలు, చిన్నారులు, వృద్ధులు ప్రతిరోజూ ఈ ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. పాదచారుల భద్రతకు తెలంగాణ ప్రభుత్వ కీలక నిర్ణయం %గూశ్రీంశీ =ఘుం% – బీఆర్ఎస్ మీద కాంగ్రెస్ ధీమా చాలానే సుమా ! పాదచారుల భద్రత, సౌకర్యం దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఆరు కొత్త స్కై వాక్స్ నిర్మించాలని నిర్ణయించింది. ఈ స్కై వాక్స్ నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్య కొంతవరకు తగ్గడంతో పాటు, రోడ్డు ప్రమాదాల సంఖ్య కూడా గణనీయంగా తగ్గుతుందని అధికారులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. లిమొదటి దశలో ఎంపికైన ఆరు ప్రాంతాలు నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఈ ఆరు ప్రదేశాలను మొదటి దశ నిర్మాణానికి ఎంపిక చేశారు. అఫ్జల్‌గంజ్, మదీనా, లక్డీకాపూల్, బీహెచ్‌ఈఎల్, జేఎన్టీయూ, మియాపూర్ టీ–జంక్షన్.. ఈ ఆరు స్కై వాక్స్ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు (%ణూ=%లు) సిద్ధం చేయాలని హైదరాబాదు మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (కి ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు



జారీ చేసింది. ఉప్పల్ స్కైవాక్ స్ఫూర్తితో.. ఇప్పటికే నిర్మించిన ఉప్పల్ స్కైవాక్ ప్రాజెక్ట్ విజయవంతమై ప్రజల నుంచి విశేష స్పందన అందుకుంది. దీనిని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వం ఈ కొత్త ప్రాజెక్ట్‌లను ముందుకు తీసుకువెళుతోంది. ఉప్పల్ స్కైవాక్ తరహాలోనే, ఈ కొత్త స్కైవాక్‌లు కూడా మెట్రో స్టేషన్లు, బస్‌స్టాప్‌లు, ప్రముఖ వాణిజ్య కేంద్రాలను కలుపుతూ రూపకల్పన చేయబడనున్నాయి. మెహదీపట్నం వద్ద స్కై వాక్ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, బస్ స్టాండ్, మెట్రో స్టేషన్‌ను కలుపుతూ మరో స్కైవాక్ నిర్మించేందుకు కూడా అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నారు. సర్వేలో తేలిన వాస్తవాలు లీ అసోసియేట్స్ సంస్థ ఇటీవల నిర్వహించిన సర్వేలో, హైదరాబాద్‌లోని 23 ప్రధాన ప్రాంతాల్లో స్కై వాక్స్ అవసరం ఉందని తేలింది. అందుకే తొలి దశలో అత్యంత రద్దీగా ఉండే ఈ ఆరు ప్రదేశాలపై దృష్టి సారించాలని ప్రభుత్వం నిర్ణయించింది. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి అధునాతన సదుపాయాలను విస్తరించనున్నట్లు సమాచారం. ఈ స్కై వాక్స్ నిర్మాణం పూర్తి కావడంతో స్మార్ట్ సిటీగా ఎదుగుతున్న హైదరాబాద్‌లో పాదచారుల భద్రతకు, సౌకర్యానికి కొత్త ఊపిరి పోసినట్లవుతుంది. ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రమాదాలు తగ్గి, నగర జీవనం మరింత సౌకర్యవంతంగా మారేందుకు ఇది శుభసూచకం.

# సామాజిక సేవలో నిరంతరం కృషి



**ప్రజావినికిడి, (నాంపల్లి):**
సామాజిక సేవలో నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ ఎస్. ఎం. హుస్సైని (ముజీబ్ భాయ్) రెడ్ హిల్స్‌లోని ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రిలో రోగుల సహాయకులకు ఉచితంగా భోజనం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రోగులకు,వారి బాగోగులు చూసుకుంటున్న సహాయకులకు ఈ ఆహార పంపిణీ ఎంతో ఉపశమనాన్ని ఇచ్చింది.డా.ముజీబ్ ప్రతి వారం క్రమం తప్పకుండా ఎం.ఎన్.జే ఆసుపత్రి వద్ద ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఎం.హుస్సైని మాట్లాడుతూ,మానవ సేవలో భాగమే ఈ కార్యక్రమం అని, ఆకలితో ఉన్న వారికి భోజనం పెట్టడం తమకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని తెలిపారు.కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలబడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది రోగులు, వారి సహాయకులు భోజనం స్వీకరించి, డాక్టర్ ముజీబ్ వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# మాగంటి సునీతమ్మ ని గెలిపించుకుంటాం

### : హెూటల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తోట మహేష్ యాదవ్




**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):** తెలంగాణ భవన్‌లో గౌరవనీయులు కేటీఆర్ సమక్షంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం హెూటల్ కార్మిక విభాగం ఆధ్వర్యంలో మాగంటి సునీతమ్మ ని గెలిపించడానికి ఘనంగా సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఎల్‌బీ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆశీస్సులతో,హెూటల్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మహేష్ అన్న ఆధ్వర్యంలో,అలాగే హెూటల్ యూనియన్ రాష్ట్ర నాయకుల సారథ్యంలో విజయవంతంగా జరిగింది. కార్మికుల ఐక్యతే మన బలం కార్మిక సంక్షేమమే మన లక్ష్యం.



# ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద పేదలకు అన్నదానం..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**,అమ్మ హెల్పింగ్ హ్యాండ్,రెడీ టు సర్వ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 300 మందికి పైగా పేదలకు అన్నదానం నిర్వహించారు. లకిడికాపూల్ లోని ఎంఎన్ జె నీలోఫర్ ఆస్పత్రుల వద్ద పేదలకు,ఆస్పత్రుల్లో రోగులకు సహాయకులుగా వచ్చిన వారికి ఉచితంగా భోజనం అందించారు.పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నట్టు హైదరాబాదులోని ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద ప్రతి ఆదివారం పేదలకు అన్నదానం నిర్వహిస్తున్నట్టు రెడీ టు సర్వ్ నిర్వాహకులు పెద్ది శంకర్ తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలోఈ సేవ కార్యక్రమంలో వాలంటరుగా పాల్గొనాలనుకునే వారు తమను సంప్రదించవాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రకాష్,రాజు, నితిన్,విజయ్ భాస్కర్,చంద్ర శేఖర్,దేవి,మౌనిక, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా AIMIM అధినేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

**ప్ర జా వ ని కి డి ,( జూ బ్లీ హి ల్స్ ):**
జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా AIMIM అధినేత ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఎర్రగడ్డ డివిజన్ శ్రీరామ్ నగర్ లో ప్రచారం నవీన్ యాదవ్ ను గెలిపించాలనిMIM నేతలకు దిశ నిర్దేశం. భారీగా తరలివచ్చిన ముస్లిం సోదరులు...



## ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ కావాలి..







**ప్రజావినికిడి,(నాగోల్):** నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాచ కొండ కమీషనర్ ఆదేశాల మేరకు ఆదివారం రోజు ఎల్బీనగర్ డివిజన్ ఏసిపి కృష్ణయ్య గౌడ్ ఆదర్వ%శీ%లో కనిపించే పోలీసింగ్ ను.నాగోల్ ముఖ్య కూడలి నందు నాగోల్ పోలీస్ లు నిర్వహించడం జరిగింది.ఇందులో ట్రాఫిక్ నియమాలు హెల్మెట్ వినియోగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ ప్రమాదాలు సైబర్ క్రైమ్,సీసీటీవీ ల ఉపయోగాలు,డ్రగ్స్ నివారణ,మహిళలు, వృద్దులు,పిల్లల పై జరిగే నేరాలు, సమాజం పట్ల పౌరుల భాద్యతల,గురించి ఏసీపీ వివరించారు.ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్ అని, సమాజం లో నేరల నియంత్రణ పట్ల భాద్యత గా వ్యహ రించాలి.అని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఇన్స్పెక్టర్ మక్బుల్ జానీ,ఎస్సై ఉమా, ఏఎస్ఐ జంగయ్య, ఏఎస్ఐ వేణుగోపాల్ . కాన్స్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల చెల్లింపుల్లో స్వల్ప మార్పులు..

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):అక్టోబర్ 26,**
ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులకు నాలుగు విడతలుగా అందచేస్తున్న బిల్లుల చెల్లింపుల ప్రక్రియలో ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐహెచ్ హెచ్ ఎల్ ) పనులను చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున ఈ మార్పు అనివార్యమైందని ఆయన తెలిపారు. కేవలం చెల్లింపుల షెడ్యూల్ లో మాత్రమే మార్పులు జరుగుతున్నాయి తప్పితే, లబ్ధిదారులకు మంజూరు చేసే లక్షల మొత్తంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రి స్పష్టం చేశారు.



ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బేస్ మెంట్ వరకూ నిర్మాణం పూర్తి అయితే ఒక లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ వరకు వచ్చిన తరువాత మరో లక్ష రూపాయలు విడుదల చేస్తున్నారు.అలాగే ప్రస్తుతం రూఫ్ పూర్తి అయిన తరువాత లబ్ధిదారులకు రూ.2 లక్షలను చెల్లిస్తున్నారు. ఉపాధి హామి పథకం ద్వారా కలుగుతున్న లబ్ధి (90 రోజుల పనిదినాలమొత్తం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం నిర్దేశించిన మొత్తం) వారి ఖాతాల్లోకే నేరుగా జమ అవుతుంది, ఈ నేపథ్యంలో లబ్ధిదారులు ఇంటి శ్లాబ్ వేసిన తరువాత చెల్లించే మొత్తాన్ని రూ.1.40 లక్షలుగా అందేచేయాలని ప్రభుత్వం నిర్ణయించనట్లు మంత్రి వివరించారు. ఇకపై శ్లాబ్ పూర్తి అయిన తరువాత రూ.1.40 లక్షలను మాత్రమే లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని, మిగిలిన మొత్తాన్ని (రూ.60 వేలను)కూడా లబ్దిదారుల ఖాతాల్లో ఉపాధి హామీ పథకం కింద అందచేస్తారని తెలిపారు.అట్లాగే ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత మిగిలిన లక్ష రూపాయలను విడుదల చేస్తారు. పరిపాలనా సౌలభ్యం రీత్యా ఈ మార్పులు అనివార్యమయ్యాయని, లబ్ధిదారులు ఈ మార్పును గమనించి ప్రభుత్వంతో సహకరించాల్సిందిగా మంత్రి కోరారు.

# పేరూరులో ఒక బాలుడు..ఒక యువకుడు మృతి

### ఈతకు వెళ్లి బాలుడు మనస్థాపంతో యువకుడు మృతి



గణేష్

**ప్రజావినికిడి,(వాజేడు):**
పేరూరు పోలీస్ స్టేషన్ పరిది లో గల రాంపూర్ గ్రామ పరిధి లో ఉన్నటువంటి బొరియల మడుగు లో బొల్లె జెశ్వంత్ (13) 8వ తరగతి అదే గ్రామంలో గల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న బాలుడు తన స్నేహితులతో ఈతకు వెళ్లి ప్రమాద వశాత్తు లోతుకి వెళ్లి ఈత రాకపోవడం వలన మృతి చెందిన బాలుడు తండ్రి బొల్లె భీమేష్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

**మనస్తాపంతో గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్య**

పేరూరు గ్రామానికి చెందిన తోట్ల గణేష్ (24) ఇతనికి ఆరోగ్యం బాగాలేక



ఎవరితో. సరిగ్గా మాట్లాడకుండా ఏపని చేయ్యకుండా ఇంట్లో ఉండేవాడు తండ్రి మందలించగా! 25 తేది అర్ధ రాత్రి. 12గంటలకు గడ్డి మందు తాగగా ఉదయం. వాళ్ళ తల్లి తండ్రులు గమనించి. ఏటూరు నాగారం, ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా: మెరుగైన చికిత్స కోసం ఎంజీఎం వరంగల్, ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పారు ఇతను గతంలో కూడా పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేయగా వరంగల్, ఆసుపత్రి లో చికిత్స చేసినట్టు తెలిసింది. మృతుడి తండ్రి తోట్ల ఐలయ్య, పిర్యాదు మేరకు పోలీసులు. కేసు నమోదు, చేసి దర్యాప్తు చేస్తున్నట్టు. పేరూరు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, తెలిపారు.

## జూబ్లీహిల్స్‌లో ధూంధామ్‌గా కాంగ్రెస్ ప్రచారం..



**ప్రకావినికిడి,(జూబ్లీహిల్స్),** నియోజకవర్గంలో ఉప ఎన్నికల ప్రచారం వేడెక్కింది. రహమత్‌నగర్ డివిజన్‌లోని శ్రీరామ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ తరఫున నిర్వహించిన ప్రచారంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ఓగత పదేళ్లుగా రాష్ట్రాన్ని బీఆర్ఎస్ అధోగతి పాలు చేసిందని తీవ్రంగా విమర్శించారు.ప్రజల అభివృద్ధి పట్ల కాకుండా స్వీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భారీ అవినీతి జరిగిందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభ్యర్థి నవీన్ యాదవ్ యువకుడు, విద్యావంతుడు, స్థానికుడని పేర్కొంటూ ఆయనను భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, యువజన నాయకుడు భవానీ శంకర్,కాంగ్రెస్ సేవాదళ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సదర్ సమ్మేళనం వేడుకలకు మీడియా సహకారం అందించాలి..

**సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దంగు శ్రీనివాస్ యాదవ్..**

**సదర్ సమ్మేళనం వాల్ పోస్టర్ ను ప్రదర్శించిన టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కేపి)..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నవంబర్ 2న, షాద్ నగర్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న సదర్ సమ్మేళనం వేడుకలకు మీడియా సహకారం అందించాలని సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు దంగు శ్రీనివాస్ యాదవ్ కోరారు. టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర నాయకులు,సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా (కెపి) ఆధ్వర్యంలో ఉప్పల జర్నలిస్టులను కలుసుకున్న నాయకులు సదర్ సమ్మేళనం వాల్ పోస్టర్ ను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ఖాజాపాషాతో పాటు రిపోర్టర్లు రాఘవేందర్ గౌడ్,శరత్, నరసింహారెడ్డి, శ్రీనివాస్,జగన్ తదితరులను యాదవ సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు నడికుడ రఘునాథ్ యాదవ్,మాధవులు యాదవ్,బాలరాజు యాదవ్,ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ చేసిన అభివృద్ధితో మాగంటి సునీతమ్మ గెలుపు ఖాయం..

**ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి..**

**మాగంటి అక్షర,దిశిరల ఎన్నికల ప్రచారం.. ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**





**ప్రజావినికిడి,(జూబ్లీహిల్స్):**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ గారి గెలుపు కొరకు మాగంటి అక్షర,దిశిరలతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సోమాజిగూడ డివిజన్లో ఎల్లారెడ్డిగూడ 277 పోలింగ్ భూత్ లో ఇంట్టింటి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో కెసిఆర చేసిన అభివృద్ధిని చూసి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతమ్మను గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ప్రచారంలో భూత్ ఇంచార్జిలు,స్థానిక నాయకులు బీఆర్ఎస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి బస్సు నడిపే డ్రైవర్లు టెర్రరిస్టులతో సమానం: సీపీ సజ్జనార్

హైదరాబాద్: **అక్టోబర్, 26,ప్రజావినికిడి:**
మద్యం సేవించి వాహనాలు నడిపేవారు టెర్రరిస్టులతో సమానమని సీనియర్ ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రోడ్లపై వారి చర్యలు ఉగ్రవాద చర్యల కన్నా ఏమాత్రం తక్కువ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. 20 మంది ప్రాణాలను బలిగొన్న కర్నూలు బస్సు ప్రమాదం నిజానికి ప్రమాదం కాదని, అది ఒక తాగుబోతు బైకర్ నిర్లక్ష్యం వల్ల జరిగిన దారుణ మారణకాండ అని ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేశారు.కర్నూలు ప్రమాద ఘటన వివరాలను సజ్జనార్ పంచుకున్నారు. బి. శివ శంకర్ అనే బైకర్ మద్యం మత్తులో తన బైక్‌పై నియంత్రణ కోల్పోవడం వల్లే ఈ ఘోరం జరిగిందని తెలిపారు. తెల్లవారుజామున 2:24 గంటలకు ఓ పెట్రోల్ బంకులో బైక్‌లో ఇంధనం నింపుకున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో నమోదయ్యాయని, సరిగ్గా 2:39 గంటలకు ఈ ఘోర ప్రమాదం జరిగిందని ఆయన వివరించారు. అతని బాధ్యతారాహిత్యం క్షణాల్లో ఎన్నో కుటుంబాలను సర్వనాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.
“మద్యం తాగి వాహనాలు నడిపేవారు ప్రతీ విషయంలోనూ టెర్రరిస్టులే. నేను నా మాటకు కట్టుబడి ఉన్నాను. వారు ప్రాణాలను, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తారు. ఇలాంటి చర్యలను ఎప్పటికీ సహించబోం,” అని సజ్జనార్ స్పష్టం చేశారు.
ఇకపై హైదరాబాద్‌లో డ్రంక్ డ్రైవింగ్‌పై జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంబిస్తున్నట్లు సజ్జనార్ ప్రకటించారు. మద్యం మత్తులో పట్టుబడిన ప్రతి ఒక్కరూ చట్టం యొక్క పూర్తి పరిణామాలను



ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. అమాయకుల జీవితాలను ప్రమాదంలో పడేసే వారి పట్ల ఎలాంటి కనికరం, మినహాయింపులు ఉండవని తేల్చిచెప్పారు. డ్రంక్ డ్రైవింగ్‌ను ఒక పొరపాటుగా చూడటం సమాజం మానుకోవాలని, అది జీవితాలను నాశనం చేసే నేరమని, దానికి తగ్గ శిక్ష కచ్చితంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# బీసీల ఆత్మగౌరవ భవనాలకు రేవంత్ ఒక్కరూపాయి కూడా ఇవ్వలేదు

**వడ్డెరల అభివృద్ధి బీఆర్ఎస్ బాధ్యత: హరీశ్‌రావు**

**హైదరాబాద్, అక్టోబరు 26 ప్రజావినికిడి,** బీసీ కులాల ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వం విలువైన భూములు కేటాయించినప్పటికీ, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఆ నిర్మాణాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం మొదలుపెట్టిన ఈ పనులకు వెంటనే నిధులు విడుదల చేసి పూర్తిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన వడ్డెర సంఘం ఆత్మీయ సమ్మేళనంలో హరీశ్‌రావు మాట్లాడుతూ, వడ్డెరలకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అందుకే వారు అడగకపోయినా హైదరాబాద్‌లో ఆ సంఘం భవన నిర్మాణానికి ఎకరం భూమి కేటాయించడంతో పాటు నిధులు కూడా ఇచ్చిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలన ‘ఇంట్లో ఈగలమోత.. బయట పల్లకిల మోత’ అన్నట్లుగా మారిందని, పంపకాల్లో తేడావచ్చి మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకుంటున్నారని విమర్శించారు. వాటాలు పంచుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలో తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ విజయయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కావాలని, కారుకు ఓటేసి మాగంటి సునీతను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

# మంత్రుల వివాదం ముగిసిన అధ్యాయం

### అధిష్టానం అడిగితే అప్పుడే వివరణ ఇచ్చాం

### కులం పేరుతో విమర్శించడం సరికాదు

### కవిత పాదయాత్రను స్వాగతిస్తున్నాం

### బీఆర్ఎస్ పదేండ్ల పాపపు పాలనలో ఆమె పాత్ర ఏంటి?

### ఈ నెలాఖరుకల్లా డీసీసీల నియామకం

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపు మాదే

### : పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్

న్యూఢిల్లీ **అక్టోబర్, 26,ప్రజావినికిడి:**
మంత్రుల పంచాయతీ ముగిసిన అధ్యాయమని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ విషయంలో ఇంకా స్పందించడానికి ఏమీ లేదన్నారు. మంత్రి కొండా సురేఖ విషయంలో పోలీసులది కమ్యూనికేషన్ గ్యాప్ అని చెప్పారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ఈ విషయాన్ని కేటీఆర్, హరీశ్‌రావులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. అసలు తుపాకులే లేనప్పుడు తుపాకీల పంచాయితీ ఎక్కడిదన్నారు. డీసీసీ అధ్యక్షుల ఎంపికపై ఢిల్లీకి వచ్చిన ఆయన ఆదివారం తెలంగాణ భవన్ లోని శబరీ బ్లాక్ లో మీడియాతో చిట్ చాట్ చేశారు. మంత్రుల మధ్య పంచాయితీపై అధిష్టానం అడిగితే అప్పుడే సంపూర్ణ వివరణ ఇచ్చామన్నారు.
అయితే ఈ విషయంలో కొండా సురేఖ కూతురు కులాల ప్రస్తావన చేయడం సరికాదన్నారు. ఆమె పార్టీకి చెందిన వ్యక్తి కాదని గుర్తు చేశారు. ఎవరు ఎక్కడైనా కులాల గురించి, మతాల గురించి మాట్లాడటం ఆక్షేపణీయమన్నారు. ఎవరు ఎంత ఎదిగితే అంత ఒదిగి ఉండాలని ఆయన సూచించారు. గోడలకు సైతం చెవులు ఉండే సమయం, జాగ్రత్తగా మాట్లాడాలని నేతలకు హితవు పలికారు. జీవన్ రెడ్డి, లక్ష్మణ్ ల మధ్య గురు శిష్యుల బంధం ఉందన్నారు. అయితే గురువుకు దక్కని మంత్రి పదవి, శిష్యుడికి లభించిందని చెప్పారు.'నాకు కూడా పార్టీలో ఇలాంటి ఎన్నో పరిణామాలు ఎదురయ్యాయి. ఓపికగా ఉండాలి. ఎవరైనా పార్టీ నియమాలకు లోబడే ఉండాలి. ఫైనల్ గా పార్టీలో అన్నింటికన్నా అధిష్టానమే సుప్రీం' అని చెప్పుకొచ్చారు.

**నెలాఖరులో డీసీసీలు**

%డీసీసీల నియామకాల విషయంలో సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీగా తన అభిప్రాయాలను సైతం అధిష్టానం తీసుకుందన్నారు. అలాగే మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తన అభిప్రాయాలను పంపారన్నారు. ఈ నెలాఖరులోపు తెలంగాణ తో పాటు రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్ మూడు రాష్ట్రాలకు చెందిన ఈ డీసీసీ ప్రకటన వస్తుందన్నారు. ఈ విషయంలో మరోసారి హైకమాండ్ నుంచి పిలుపు రాదాని భావిస్తున్నట్లు చెప్పారు. అయితే ఆశావాహులు ఎక్కువగా ఉన్న జిల్లాల డీసీసీల ఎంపిక కొలిక్కి రాలేదని, ఈ విషయంలో అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. కరీంనగర్ జిల్లా డీసీసీ కోసం 36 అప్లికేషన్లు వచ్చాయన్నారు. ఇందులో ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానిక మంత్రులు పలువురి పేర్లను సిఫారసు చేశారన్నారు. అలాగే రంగారెడ్డి, హైదరాబాద్, ఇతర ఏరియాల నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ఉన్నారన్నారు.

**ఎమ్మెల్యేలకు డీసీసీ బాధ్యతలు..**

డీసీసీల నియామకముల విషయంలో నలుగురు ఎమ్మెల్యేలకు ఆయా బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉందన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సతీమణి డీసీసీ అధ్యక్ష పదవి కోసం అప్లై చేసినట్టు తెలిసిందన్నారు. కొన్ని చోట్ల ఎమ్మెల్యేలు డీసీసీ బాధ్యతలు తీసుకోవడం మంచిదన్నారు. ఎమ్మెల్యేలకు డీసీసీ పదవులు డబుల్ పోస్టులుగా చూడటం లేదన్నారు. సదరు కుటుంబాలు అప్పటికే పార్టీలో ఉండి, సర్వీస్ చేస్తుంటే వాళ్ల వారసులకు పదవులు అడ్డంకి కాదన్నారు.
ఉన్నపళంగా తెరపైకి వచ్చి పోస్టులు అడిగితే ఇవ్వరని కరాకండిగా తేల్చి చెప్పారు.'నేను పార్టీలో ఉన్నా.. నాకొడుకు ఇప్పటిప్పుడు వచ్చి పోస్ట్ అడిగితే ఇవ్వరు.



అదే కోమటి రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంటి వాళ్ల కుటుంబాలు పార్టీలో సుదర్ఘ కాలంగా ఉన్నాయి. వాళ్లకు ఇస్తారు' అని ఉదహరించారు. రెండు పదవులు ఉండొద్దు అనే నిబంధన ఉందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఒక పదవికి సెలెక్ట్ అయితే, ఇంకో పదవికి రాజీనామా చేయాల్సిందేనన్నారు.

**కవిత పాదయాత్రను స్వాగతిస్తున్నాం**

%ప్రజాస్వామ్యాన్ని నమ్మే కాంగ్రెస్ పార్టీ కి చెందిన నేతగా ఎమ్మెల్సీ కవిత పాదయాత్రను స్వాగతిస్తున్నట్లు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. పాదయాత్రలు చాలా మంచిదని, కనీసం ప్రజల సమస్యలైనా తెలుస్తాయన్నారు. అయితే కవిత సగం నిజాలు, సగం అబద్ధాలు చెబుతున్నారన్నారు. మొత్తం నిజాలు మాట్లాడినప్పుడు పూర్తిగా ఆమెను స్వాగతిస్తామని చెప్పారు. కేసీఆర్ పదేండ్ల పాపను పాలనలో కవితకు సైతం భాగస్వామ్యం ఉందని, అందుకే ఆమెను ప్రశ్నిస్తున్నట్టు చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో అపుడు అమరవీరులకు ఎందుకు న్యాయం చేయలేదో ప్రజలకు చెప్పాలన్నారు.
అన్ని అంశాల్లో కవిత వాస్తవాలు మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి సరైన విధంగా రాష్ట్రానికి సహకారం లేదన్నారు. పార్టీలు, రాజకీయాలు ఎన్నికల వరకే అని ఎన్నికలు ముగిసాక అభివృద్ధి కోసం అన్ని పార్టీలు కృషి చేయాలన్నారు. ఈ విధానంతోనే పక్కరాష్ట్రమైన తమిళనాడు ఎంతో సాధించుకుందని గుర్తు చేశారు. కానీ తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, సంజయ్ ల నిర్లక్ష్యం వల్ల మెట్రో ఫేస్ %-% 2, ప్రాజెక్ట్ లు, పరిశ్రమల్లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని చెప్పారు.

**చేపల పులుసు మత్తులో కేసీఆర్%**

%ఉద్యమ నేతగా కేసీఆర్ ను గౌరవిస్తామని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆయనతో పాటు తాము సైతం తెలంగాణ ఉద్యమంలో పోరాడామని గుర్తు చేసుకున్నారు. అయితే.. కేసీఆర్ పదేండ్లు గాడి తప్పిన పాలన చేశారని విమర్శించారు. అందువల్లే రాష్ట్రం దివాలా తీసిందని విమర్శించారు. ఏపీ మాజీ మంత్రి రోజా ఇంట్లో చేపల పులుసు మత్తులో కేసీఆర్ రాయలసీమను రతనాల సీమ చేస్తానంటూ తెలంగాణ కు అన్యాయం చేశారన్నారు. కేసీఆర్ ఉదాసీనత మాటల వల్లే ఏపీ సర్కార్ బనక చర్ల ప్రాజెక్ట్ ను తెరపైకి తెచ్చిందని ఫైర్ అయ్యారు.

**హైకమాండ్ రాడార్ లో**

%పార్టీ నేతలు ఎవరూ పార్టీ లైన్ దాటొద్దని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మరోసారి హెచ్చరించారు. రాష్ట్రంలో పరిస్థితులు అన్నింటిని హైకమాండ్ గమనిస్తుందని చెప్పారు. 'అందరం హైకమాండ్ రాడార్ లో ఉన్నామని గుర్తుంచుకోవాలి. మంత్రులు, నేతలు చేసే అన్ని మంచి, చెడులు అధిష్టానం నోట్ చేస్తుంది.' అని తెలిపారు. కేసీఆర్ తో చర్చలో డీసీసీల నియామకంతో పాటు జూబ్లీహిల్స్ ఎన్నికలు, మంత్రుల తీరు, తాజా రాజకీయ పరిస్థితులను వివరించినట్టు చెప్పారు. కాగా తాజా రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ లో మంత్రుల తీరుపై సీఎం రేవంత్ రెడ్డి చర్చించారన్నారు. అధిష్టానం ఆదేశాలతో పాటు కలిసి గట్టిగా ఉండాల్సిన విషయాన్ని స్పష్టంగా చెప్పారన్నారు.

**జూబ్లీహిల్స్‌లో 100 శాతం గెలుస్తాం**

%బీజేపీకి ఎప్పుడైనా కూడా మతం పేరుతో రాజకీయాలు చేయడమే తప్పా అభివృద్ధి తెలియదన్నారు. మతం పేరుతో ఓట్లు దండుకోవడమే ఆ పార్టీ విధానమని ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఇదే యోచనలో కమలం పార్టీ ముందుకెళ్తుందని విమర్శించారు. రాముడు పేరు వాడుకోవడం తప్పా కేంద్రం మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి సికింద్రాబాద్ నియోజక వర్గానికి ఏం చేశాడో చెప్పాలని ప్రశ్నించారు. మరో మంత్రి బండి సంజయ్ పీజేఆర్ నిర్మించిన పెద్దమ్మ టెంపుల్ ను ఉండగా, ఉప ఎన్నికల్లో గెలిస్తే అదే పెద్దమ్మ ఆలయం నిర్మిస్తామని చిల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు. 'గుళ్లు, గోపురాలను బీజేపీ వాడుకుంటోంది. వేలాది ఏండ్ల కిందటే రాముడు ఏలాడు. కానీ దేశానికి స్వాతంత్ర్య వచ్చిన 40 ఏండ్లకు బీజేపీ పుట్టింది. మరి వారికి శ్రీరాముడితో ఏం సంబంధం' అని ప్రశ్నించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఒక్కో నియోజక అభివృద్ధి జరుగుతోందన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల విషయంలో వ్యక్తిగత విషయాల జోలికి వెళ్ళడం తమ సంస్కృతి కాదన్నారు. మాజీ ఎమ్మెల్యే, దివంగత మాగంటి కుటుంబ విషయాలు.. మీడియాలో చూశాకే తెలుసు అని చెప్పారు. జూబ్లీహిల్స్ లో 10 ఏండ్లు బీఆర్ఎస్ గెలిస్తే ఓటు చోరీ కాంగ్రెస్ తో ఎలా సాధ్యమన్నారు. ఓట్ చోరీ పై తొలుత ఫిర్యాదు చేసింది రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విషయంలో మంత్రులు, అధికారులు ఎవరైనా జవాబుదారీ తనంగా ఉండాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం అని, 100 శాతం గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలో ప్రచారంలో భాగంగా ఫస్ట్ ఫేజ్ లో 4, సెకండ్ ఫేజ్ లో 2 మీటింగ్ లు ఏర్పాటు చేయబోతున్నట్టు చెప్పారు.

# కేసీఆర్, బీఆర్ఎస్‌ను అంశాల వారీగానే విమర్శిస్తా

### వారు కాదనుకున్నాకే రాజీనామా చేశా

### మోసపూరిత వ్యక్తులదే పైచేయి అయ్యింది

### 'జూబ్లీహిల్స్'పై నిర్ణయం తీసుకోలేదు

### బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు అదే వస్తుంది: ఎమ్మెల్సీ కవిత

**నిజామాబాద్, అక్టోబర్, 26,ప్రజావినికిడి:**
కొంతమంది కారణంగానే కేసీఆర్‌కు చెడ్డ పేరు వస్తోందని.. బీఆర్ఎసను, కేసీఆర్‌ను అంశాల వారీగా మాత్రమే విమర్శిస్తానని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు ఎందుకు బయటకు వచ్చారో తనకు తెలియదని.. ఆ సమయంలో తాను జైల్లో ఉన్నానన్నారు. తాను బీఆర్ఎసలో ఉన్నప్పుడు ఎవరైనా ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉంటే వారితో మాట్లాడేదాన్నని.. వారిని పార్టీలోనే ఉంచే ప్రయత్నం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తన విషయంలో పార్టీ ఏకపక్ష నిర్ణయం తీసుకుందని.. అసలు తాను బయటకు రావాలని అనుకోలేదన్నారు. నిజామాబాద్‌లో జనంబాట కార్యక్రమంలో భాగంగా



రెండో రోజు ఆదివారం ఓ హోటల్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. అనివార్య పరిస్థితుల్లోనే పార్టీ బయటకు వచ్చానని.. వారు కాదనుకున్న తర్వాతే రాజీనామా చేశానని తెలిపారు. పార్టీలో ఉండగా మాట్లాడాల్సిన అన్ని చోట్ల మాట్లాడానని.. కానీ పార్టీకి నష్టం చేసే, బాధ్యత మరిచిన మోసపూరిత వ్యక్తులదే పైచేయి అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. వాళ్ల కారణంగానే బీఆర్ఎస్, కేసీఆర్‌కు నష్టం జరగనుందన్నారు. ఐదేళ్ల క్రితమే ఎవరి పనితీరు ఏంటని తెలుసుకొని ఉంటే మొన్నటి ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయేది కాదని చెప్పారు. తాను బీఆర్ఎసలో తిరుగుబాటు చేయలేదని..అంత అవకాశమివ్వకుండానే బయటకు పంపారని చెప్పారు.
'నా బాధ ప్రజలకు చెబుతా.. వాళ్ల బాధ వింటా.. పరిష్కార మార్గానికి ప్రయత్నం చేస్తా..' అని కవిత అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నిక విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, ఏ పార్టీకి ఓటేయాలన్నది స్థానిక జాగృతి కార్యకర్తలే నిర్ణయం తీసుకుంటారన్నారు. పార్టీ పెట్టుడు పెద్ద పని కాదని, కానీ పార్టీ కన్నా కూడా ప్రజల సమస్యలు తీరడం ముఖ్యమని చెప్పారు. కేసీఆరే తనతో పార్టీ పెట్టిస్తున్నారని వస్తున్న వార్తల్లో నిజం లేదని స్పష్టంచేశారు. కాంగ్రెస్ వాళ్లు తనకు మద్దతు తెలుపుతున్నారన్న దాంట్లో వాస్తవం లేదని.. వాళ్లకే ప్రజల్లో ఏ ఆదరణ లేదని ఎద్దేవా చేశారు. అనుకోకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. దాన్ని కూడా కాపాడుకోలేకపోతోందని విమర్శించారు. స్థానిక ఎన్నికలు వచ్చినప్పుడు ఏం చేయాలన్న దానిపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రానికి చెందిన 8 మంది బీజేపీ ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ బిల్లు నడుచుకుంటూ వస్తుందన్నారు. తాను జనంబాటకు వస్తున్నానని తెలిసి ఓ బీజేపీ ఎంపీ తన గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని.. ఆయన అవినీతిని త్వరలోనే బయటపెడతానన్నారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు బీసీ సంఘాల మద్దతు.

### . కేసీఆర్‌పై జాజుల ఫైర్

### నవీన్‌ను 'రౌడీ షీటర్' అన్న కేసీఆర్ వ్యాఖ్యలను ఖండించిన జాజుల శ్రీనివాస్ గౌడ్

### కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

### బీఆర్ఎస్, బీజేపీలను ఉప ఎన్నికలో ఓడించాలని బీసీ సమాజానికి పిలుపు

### బీఆర్ఎస్ నేతలే అసలైన రౌడీలు, భూ కబ్జాదారులని ఆరోపణ

### స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల కోసం నవంబర్ 1న ప్రత్యేక ప్రార్థనలు

జూబ్లీహిల్స్ **అక్టోబర్, 26,ప్రజావినికిడి:**
జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు బీసీ సంఘాలు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఉన్నత విద్యావంతుడైన బహుజన బిడ్డపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'రౌడీ షీటర్' అని ముద్ర వేయడాన్ని



తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. కేసీఆర్ తన వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకుని, బీసీ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.
శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పలు బీసీ సంఘాల నేతలతో కలిసి జాజుల శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. సామాజిక కార్యకర్త అయిన నవీన్ యాదవ్‌పై ఏ పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఉందో కేసీఆర్ స్పష్టమైన ప్రకటన చేయాలని సవాల్ విసిరారు. బీసీలంటే కేసీఆర్‌కు లెక్కలేదని, వారిని మోసగించడంలో బీఆర్ఎస్‌కు సాటిలేదని విమర్శించారు.
కేసీఆర్ పెంచి పోషించిన బీఆర్ఎస్ పార్టీ నేతలే అసలైన రౌడీలు, దోపిడీదారులు, భూ కబ్జాదారులని జాజుల ఆరోపించారు. ఓటు అనే ఆయుధంతో ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీలను రాజకీయంగా బొంద పెట్టడానికి బీసీ సమాజమంతా సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఆ రెండు పార్టీలను బీసీలంతా ఏకమై చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు.
ఇదిలా ఉండగా, రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాకారం కావాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ తెలిపారు. నవంబర్ 1వ తేదీన లంగర్‌హౌస్‌లోని బాపూఘాట్‌లో ఈ కార్యక్రమం ఉంటుందని ఆయన కోరారు.

# ప్రాణం తీసిన శునకం

### అడ్డు రావడంతో ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన మహిళా బైకర్


### వాహనంతో సహా లారీ కింద ఇరుక్కుపోయి దుర్మరణం




**సత్తుపల్లి అక్టోబర్, 26,ప్రజావినికిడి::**
రహదారిపై అడ్డంగా పరుగెత్తిన శునకం.. రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ ప్రాణం పోవడానికి కారణమైంది. రోడ్డుపై ద్విచక్రవాహనం(స్కూటర్)లో వెళుతుండగా హఠాత్తుగా ఓ శునకం అడ్డురావడంతో కంగారుపడిన ఓ మహిళ తన వాహనంపై నియంత్రణ కోల్పోయి.. రోడ్డు పక్కన ఆగి ఉన్న ఓ లారీని వెనుక నుంచి ఢీకొట్టి తీవ్రంగా గాయపడింది. తన ద్విచక్రవాహనంతో సహా ఆ లారీ వెనుక భాగంలో ఇరుక్కుపోయిన ఆమె అలానే ప్రాణాలు కోల్పోయింది. ఖమ్మం జిల్లాలో ఆదివారం ఈ ఘటన చోటు చేసుకుంది. సత్తుపల్లికి చెందిన మోరంపూడి స్వర్ణలత (56), రామకోటేశ్వరరావు దంపతులకు కుమార్తె నాగశ్రీ, కుమారుడు నాగశ్యామ్ ఉన్నారు. నాగశ్రీ అమెరికాలో స్థిరపడగా శ్యామ్ హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగం చేస్తున్నారు. బ్రెయిన్ ఆపరేషన్ జరగడంతో రామకోటేశ్వరరావు కొంతకాలంగా ఇంటికే పరిమితం అయ్యారు. దీంతో స్వర్ణలత వ్యవసాయ పనులు కూడా చూసుకుంటున్నారు. ఈ క్రమంలో దమ్మపేట మండలం రెడ్యాలపాడులోని పామాయిల్ తోటల వద్దకు ద్విచక్రవాహనంపై వెళ్లిన స్వర్ణలత తిరుగు ప్రయాణంలో తమ్మిలేరు వంతెన ఎక్కుతుండగా ఓ కుక్క అడ్డువచ్చింది. దీంతో వాహనంపై నియంత్రణ కోల్పోయిన స్వర్ణలత.. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీ వెనుక భాగాన్ని ఢీకొట్టారు. లారీ వెనుక భాగంలో ఆమె ఇరుక్కుపోవడంతో అక్కడికక్కడే ప్రాణం విడిచారు. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

## తెలంగాణలో నవంబరు 3 నుంచి ప్రైవేట్ కళాశాలల బంద్!

**అక్టోబర్, 26,ప్రజావినికిడి:**



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణలోని ప్రైవేట్ విద్యాసంస్థలు ఆందోళన బాట పట్టాయి. ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 900 కోట్ల బకాయిలను నవంబర్ 1వ తేదీలోగా చెల్లించకపోతే, నవంబర్ 3 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలలను నిరవధికంగా మూసివేస్తామని తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య స్పష్టం చేసింది. ఈ మేరకు సమాఖ్య ఛైర్మన్ ఎన్. రమేశ్ బాబు ఆదివారం హైదరాబాద్‌లో మీడియాకు వివరాలు వెల్లడించారు.ప్రభుత్వం తమకు మొత్తం రూ. 1200 కోట్ల ఫీజు బకాయిలు ఉండగా, ఇప్పటివరకు కేవలం రూ. 300 కోట్లు మాత్రమే విడుదల చేసిందని రమేశ్ బాబు తెలిపారు. మిగిలిన రూ. 900 కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. "ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి సహకారం అందడం లేదు. మంత్రులు కూడా మా సమస్యలను పట్టించుకోవడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించకపోతే కాలేజీలను నడపడం కష్టమని, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తమ ఆందోళనను మరింత ఉద్ధృతం చేస్తామని రమేశ్ బాబు హెచ్చరించారు. ప్రభుత్వ వైఖరిలో మార్పు రాకపోతే నవంబర్ 10వ తేదీన సుమారు 2 లక్షల మందితో భారీ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించారు. విచారణల పేరుతో ప్రభుత్వం తమను భయపెట్టాలని చూస్తోందని, పోలీసులను పంపితే ఒక్కరిని కూడా కాలేజీ ప్రాంగణంలోకి అనుమతించబోమని ఆయన తేల్చిచెప్పారు.

# ఆలయ అభివృద్ధి కి గ్రానైట్ అందజేత...

**గణపురం/అక్టోబర్, 26,ప్రజావినికిడి:**



గణపురం మండల కేంద్రంలోవచ్చేనెల నవంబర్ తేదీలో 14, 15,16,జరగనున్న ప్రతిష్టాపన మహోత్సవం సందర్భంగా అనేక మంది దాతలు ముంకు వచ్చి ఆలయ అభివృద్ధి ల్లో తమవంతు సహకారం అందిస్తున్నారు. ప్రఖ్యాతిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో కార్తీక మాసాన్నికి గణపతి శివలింగ నవగ్రహా అష్ట బలిపీఠ ప్రతిష్టాపన కొరకు తమ వంతుగా స్థానిక గణపురం మండల కేంద్రానికి చెందిన బూర రజిత రాజగోపాల్ గౌడ్ సిఐ 33000 రూ విలువ గల గ్రానైట్ ను ఆలయనికి అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది పూజా కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ భటిక స్వామి బూర రాజగోపాల్ గౌడ్ మాదాసు మొగిలి గౌడ్ మాదాసు అర్జున గౌడు ఉయ్యాల బిక్షపతి గౌడ్ దయ్యాలభద్రయ్య పాండవుల భద్రయ్య మోటపోతుల రాజన్న గౌడ్ గోరంటల రాజన్న గుప్త తదితర భక్తులు పాల్గొన్నారు

# శ్రీ నాగలింగేశ్వర ఆలయంలో భక్తుల కోలాహాలం





**గణపురం/అక్టోబర్, 26,ప్రజావినికిడి:**:గణపురం మండల కేంద్రంలోని కాకతీయ కళాక్షేత్రం రెడ్డి గుడి శ్రీ నాగలింగేశ్వరాలయం లో శనివారం నాగుల చవితి సందర్భంగా ఆలయంలో ఆలయ అర్చకులు పానుగంటి భద్రయ్య సూర్యోదయ సమయంలో మొదట గణపతి పూజతో పూజా కార్యక్రమం మొదలుపెట్టి శ్రీ నాగలింగేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించడం జరిగింది అదేవిధంగా నాగుల చవితి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల నాగేంద్ర స్వామి పుట్టకు అభిషేకాలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్య లో పూజా కార్యక్రమంలో పాల్గొని నాగేంద్ర స్వామి వారికి పాలు పండ్లు పూలు సమర్పించారు పూజా కార్యక్రమం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రానున్న కార్తిక పౌర్ణమి రోజు ఆలయంలో సాయంత్రం 10,000 దీపాలతో దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ప్రతి ఏటా నిర్వహించే దీపోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఆలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ చైతన్య సదస్సు

**సత్తుపల్లి/అక్టోబర్, 26,ప్రజావినికిడి:**సత్తుపల్లి నందు న్యాయ చైతన్య సదస్సు శనివారం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సత్తుపల్లి జడ్జి యం. శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ కోర్టులు ఎన్ని రకాలుగా ఉంటాయి, ఏ కోర్ట్ లో ఏ ఏ కేసులు వాదిస్తారో వివరంగా తెలియజేశారు. ప్రాంసరి నోట్ ఏవిధంగా రాయాలి, అది ఎంత కాలం వరకు చెల్లుబాటు అవుతుంది, ప్రాంసరి నోట్ మీద కేసు సంబంధించి కోర్టుకు ఏవిధంగా వెళ్లాలో తెలియజేశారు, సివిల్ కేసులంటే ఏమిటి, క్రిమినల్ కేసులంటే ఏమిటి, బెయిల్ బుల్ కేసులు గురించి, నాన్ బెయిల్ బుల్ కేసులు గురించి వివరించారు. ఆడపిల్లలు సమాజంలో ఏవిధంగా నడుసుకోవాలో వివరించారు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కోర్టులు సంబంధించి , కేసులకు సంబంధించి చాల విషయాలు విద్యార్థులకు తెలియజేసినందుకు జడ్జి కి ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ బి భాగ్యలక్ష్మి, లలితమ్మ, ప్రమీల, కల్పన, సత్యనారాయణ, కృష్ణవేణి, రామారావు, రాణి, శ్వేత,సమ్మక్క, శిరోమణి, వెంకటేశ్వరరావు, సౌజన్య పాల్గొన్నారు.

# దొంగలతో పోరాడిన డీసీపీ చైతన్య ధైర్యం అమోఘం: డీజీపీ శివధర్‌రెడ్డి

హైదరాబాద్: **అక్టోబర్, 26,ప్రజావినికిడి:**
గాయపడిన దొంగ ఒమర్ అన్సారీకి కూడా చికిత్స చాదర్‌ఘాట్‌లో సెల్‌ఫోన్ దొంగలను పట్టుకునే ప్రయత్నంలో గాయపడిన డీసీపీ చైతన్యకుమార్‌ను, ఆయన గన్‌మ్యాన్‌ను తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి పరామర్శించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్‌తో కలిసి సోమాజిగూడలోని యశోదా ఆసుపత్రికి వెళ్లిన ఆయన, చికిత్స పొందుతున్న డీసీపీ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీసీపీ చైతన్యకుమార్‌తో మాట్లాడారు.




ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడిన డీజీపీ శివధర్‌రెడ్డి, డీసీపీ చైతన్యకుమార్ ఆరోగ్యం నిలకడగా ఉందని, మెరుగుపడుతోందని తెలిపారు. "సోమవారం ఆయన్ను డిశ్చార్జ్ చేసే అవకాశం ఉంది. డీసీపీ చైతన్యకుమార్ ఒక ఆదర్శవంతమైన అధికారి. విధి నిర్వహణలో భాగంగా ఆయన చూపిన చొరవ, ధైర్యసాహసాలు ప్రశంసనీయం. దొంగ చేతిలో కత్తి ఉందని తెలిసినా వెనకడుగు వేయకుండా అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించారు. ఆయనతో పాటు గన్‌మ్యాన్ కూడా అంతే ధైర్యాన్ని ప్రదర్శించారు. పోలీస్ శాఖ తరపున వారిద్దరినీ అభినందిస్తున్నాం" అని డీజీపీ పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్ ప్రాంతంలో సెల్‌ఫోన్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒమర్ అన్సారీ అనే వ్యక్తిని పట్టుకోవడానికి డీసీపీ చైతన్యకుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. ఈ క్రమంలో నిందితుడు కత్తితో డీసీపీపై దాడికి యత్నించాడు. ఆత్మరక్షణ కోసం డీసీపీ కాల్పులు జరపగా, నిందితుడు గాయపడ్డాడు. ఈ ఘటనలో డీసీపీతో పాటు ఆయన గన్‌మ్యాన్‌కు కూడా స్వల్ప గాయాలయ్యాయి.

గాయపడిన దొంగ ఒమర్ అన్సారీకి కూడా ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరిగిందని, ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడని డీజీపీ తెలిపారు. చైతన్యకుమార్ వంటి అధికారుల వల్లే సమాజంలో భద్రతాభావం పెరుగుతుందని, వారి చర్యలు పోలీస్ బలగాలకు స్ఫూర్తినిస్తాయని శివధర్‌రెడ్డి అభిప్రాయపడ్డారు.

# అత్యంత పారదర్శకంగా మద్యం లాటరీ ప్రక్రియ నిర్వహణకు పటిష్టఏర్పాట్లు

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ అక్టోబర్, 26,ప్రజావినికిడి:**
అత్యంత పారదర్శకంగా మద్యం లాటరీ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఆదివారం మెదక్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్, బోధన్ రోడ్, మెదక్ ఫంక్షన్ లాటరీ నిర్వహణ ఏర్పాటులను కలెక్టర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 – 27 సంవత్సరాలకు మెదక్ జిల్లా లోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని %రూ%4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ తేదీ 23.10.2025 రోజున ముగిసిందని తెలిపారు.మెదక్ జిల్లాలోని మొత్తం (49) మద్యం షాపులకు గాను (1420) దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. దరఖాస్తు ఫీజు రూపంలో 42 కోట్ల 60 లక్షల రూపాయల ఆదాయం ఆర్జించడం జరిగిందన్నారు.






తేదీ 27.10.2025 సోమవారం రోజున మద్యం షాపుల కేటాయింపుకు సంబంధించిన లాటరీ ప్రక్రియను మెదక్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్, బోధన్ రోడ్, మెదక్ ఫంక్షన్ హాల్ నందు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లాలోని మద్యం షాపులకు దరఖాస్తు చేసిన దరఖాస్తుదారులు లేదా ఆథ్రైజ్డ్ రెప్రెసెంటేటివ్ తేదీ 27.10.2025 సోమవారం రోజున ఉదయం 9.30 గంటలకల్లా శ్రీ వెంకటేశ్వర గార్డెన్స్ నందు హాజరు కావాలన్నారు. దరఖాస్తుదారులు లేదా ఆథ్రైజ్డ్ రెప్రెసెంటేటివ్ ఈ కార్యక్రమానికి హాజరు కావడానికి వారు దరఖాస్తు చేసిన సమయంలో వారికి ఇచ్చినటువంటి రసీదు %cum Entry pass% ఒరిజినల్ ను తీసుకొని హాజరు కావాల్సి ఉంటుందని కోరారు ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతులు దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలి.**

**నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతాంగానికి అందాలి**

**మెదక్ అక్టోబర్, 26,ప్రజావినికిడి:**
అదివారం మెదక్ మండల రాజ్ పల్లి గ్రామంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ఫ్యాక్స్ కొనుగోలు కేంద్రంన్నీ , 33 /11 సబ్ స్టేషన్ను తనిఖీ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో, సబ్ స్టేషన్ లో పలు రికార్డులను పరిశీలించారు. ధాన్యం సేకరణ తీరును, మాశ్చరైజేషన్ను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ ఏ విధంగా సరఫరా అవుతుందో ఎన్ని గంటలు రైతులకు అందిస్తున్నారు వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా





వ్యాప్తంగా 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,కేంద్రాల దగ్గర రైతులు ధాన్యాన్ని ఆరబెడుతున్నారని అందులో మాయిచ్చరైన ధాన్యానికి టోకెన్ అందిస్తున్నామని తెలిపారు. టోకెన్ అందించడంతోపాటు మిల్లులకు కూడా ట్యాగింగ్ ఇచ్చేస్తున్నామన్నారు. ధాన్యం సరఫరాకు వాహనాలన్నీ సిద్ధంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోలు బిల్లులు త్వరగా చెల్లించేందుకు కూడా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రైతులు దళారులను నమ్మి రైతులు మోస పోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలని వెల్లడించారు. నిరంతర నాణ్యమైన ఉచిత విద్యుత్ రైతులకు అందాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# లక్కు కిక్కు ఎవరికో?..
# నేడు మద్యం షాపులకు డ్రా

హైదరాబాద్: **అక్టోబర్, 26,ప్రజావినికిడి:**
మద్యం షాపులకు నేడు డ్రా నిర్వహించడానికి ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. హైకోర్టు నుంచి మద్యం షాపులకు అనుమతి రావడంతో ఏర్పాట్లను చేసుకోవాలని అధికారులకు ఎక్సైజ్ కమిషనర్ సి.హరికిరణ్ అదేశాలివ్వడంతో అధికారులు ఏర్పాట్ల చేస్తున్నారు. మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా (లాటరీ) పద్ధతిలో మద్యం షాపుల లైసెన్స్‌ల ఎంపిక జరుగుతుంది. జిల్లాల వారీగా నేడు ఉదయం 11 గంటలకు దరఖాస్తులు దాఖలు చేసిన వారి సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా ఈ డ్రా ప్రక్రియ కొనసాగనుంది. మొత్తం 34 కేంద్రాల్లో జిల్లాల వారీగా కలెక్టర్‌ల చేతులమీదుగా ఈ డ్రాను నిర్వహించనున్నారు. మొత్తం 95,137 దరఖాస్తులకు గాను రూ.2,854.11 కోట్ల ఆదాయం ఎక్సైజ్ శాఖకు వచ్చింది. రంగారెడ్డి డిసి పరిధిలో అధికంగా దరఖాస్తులు... అధికంగా దరఖాస్తులు రంగారెడ్డి డిసి పరిధిలో వచ్చాయి. దరఖాస్తుల్లో అధికంగా శంషాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో వచ్చాయి. శంషాబాద్ పరిధిలోని 100 షాపులకు గాను 8,536 దరఖాస్తులు వచ్చాయి. ఇక, రెండోస్థానంలో సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆఫీసు నిలిచింది. సరూర్‌నగర్ పరిధిలో 134 షాపులు ఉండగా 7,845 దరఖాస్తులు, మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో 114 షాపులకు గాను 6,063 దరఖాస్తులతో మూడోస్థానంలో నిలిచింది. వాటితో పాటు మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో 88 షాపులకు గాను 5,168 దరఖాస్తులు, నల్లగొండ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో 155 షాపులకు గాను 4,906 దరఖాస్తులు, సంగారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధిలో 101 షాపులకు గాను 4,432 దరఖాస్తులు, ఖమ్మం పరిధిలోని 122 షాపులకు గాను 4,430 దరఖాస్తులు వచ్చాయి. ఇక, కొత్తగూడెంలోని 88 షాపులకు 3,922 దరఖాస్తులు రావడం విశేషం.

జిల్లాల వారీగా డ్రాలు జరిగే.... అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు రాగా (రత్నా గార్డెన్ మావాలలో) డ్రా నిర్వహించనున్నారు. కొమురం భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680 దరఖాస్తులు (కలెక్టర్ కాంప్లెక్స్‌లో), మంచిర్యాలలో 73 షాపులకు 1,712 (పివిఆర్ గార్డెన్‌లో), నిర్మల్‌లో 47 షాపులకు 3,002 దరఖాస్తులు రాగా (కలెక్టర్ కాంప్లెక్స్‌లో), జగిత్యాలలో 71 షాపులకు 1,966 రాగా (విరూపాక్షి గార్డెన్)లో, కరీంనగర్‌లో 94 షాపులకు 2,730 (కలెక్టర్ కాంప్లెక్స్‌లో), పెద్దపల్లిలో 77 షాపులకు 1,507 దరఖాస్తులు రాగా (స్వరూప గార్డెన్‌లో), రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1,381 రాగా, (కలెక్టర్ కాంప్లెక్స్‌లో), ఖమ్మంలో 122 షాపులకు 4,430 దరఖాస్తులు



రాగా (సిక్వేల్ క్లబ్), కొత్తగూడెంలో 88 షాపులకు 3,922 రాగా (కొత్తగూడెం క్లబ్‌లో), జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774 రాగా (ఐడిఓసి కాంప్లెక్స్‌లో), మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2,487 దరఖాస్తులు రాగా (కలెక్టర్ కాంప్లెక్స్‌లో), నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1,518 దరఖాస్తులు రాగా (కలెక్టర్ కాంప్లెక్స్‌లో), వనపర్తిలో 37 షాపులకు 757 దరఖాస్తులు రాగా (కలెక్టర్ కాంప్లెక్స్‌లో), మెదక్‌లో 49 షాపులకు 1,920 దరఖాస్తులు రాగా (శ్రీ వెంకటేశ్వర కాంప్లెక్స్‌లో), సంగారెడ్డి 101 షాపులకు 4,432 దరఖాస్తులు రాగా (జెఎస్ఆర్ గార్డెన్, పంక్షన్‌హాల్‌లో), సిద్దిపేట్ లో 93 షాపులకు 2,782 దరఖాస్తులు రాగా (సిసి గార్డెన్, కరీంనగర్ రోడ్డు), నల్లగొండలో 155 షాపులకు గాను 4,906 దరఖాస్తులు రాగా (లక్ష్మీగార్డెన్ హైదరాబాద్ రోడ్డులో), సూర్యాపేట్‌లో 99 షాపులకు గాను 2,771 దరఖాస్తులు రాగా (కలెక్టర్ కాంప్లెక్స్‌లో), యాదాద్రి భువనగరిలో 82 షాపులకు 2,776 దరఖాస్తులు రాగా (రాధాకృష్ణ పంక్షన్‌హాల్‌లో), కామారెడ్డిలో 49 షాపులకు 1,502 దరఖాస్తులు రాగా (రేణుకాదేవి, కళ్యాణమండపంలో), నిజామాబాద్‌లో 102 షాపులకు 2,786 దరఖాస్తులు రాగా (భారతి గార్డెన్‌లో), మల్కాజిగిరిలో 88 షాపులకు 5,168 దరఖాస్తులు రాగా (పాలనీ కన్వేషన్‌లో), ( మేడ్చల్‌లో 114 షాపులకు 6,063 దరఖాస్తులు రాగా (పాలనీ కన్వేషన్‌లో), సరూర్‌నగర్‌లో134 షాపులకు 7,845 దరఖాస్తులు రాగా (మల్లిక కన్వేన్షన్‌లో), శంషాబాద్‌లో100 షాపులకు 8,536 దరఖాస్తులు రాగా (మల్లిక కన్వేన్షన్‌లో), వికారాబాద్‌లో 59 షాపులకు 1,808 దరఖాస్తులు రాగా (అంబేద్కర్ భవన్‌లో), జనగాంలో 47 షాపులకు 1,697 దరఖాస్తులు రాగా (నందన్ గార్డెన్‌లో), భూపాలపల్లిలో 60 షాపులకు 1,863 దరఖాస్తులు రాగా (ఇల్లెంద్ క్లబ్‌హౌజ్‌లో), మహబూబాబాద్‌లో 59 షాపులకు 1,800 దరఖాస్తులు రాగా (ఏబి పంక్షన్‌హాల్‌లో), వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1,958 దరఖాస్తులు రాగా (నానీ గార్డెన్‌లో), వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3,175 దరఖాస్తులు రాగా (అంబేద్కర్ భవన్, గోకుల్‌నగర్, హన్మకొండలో) ఈ డ్రాను నిర్వహిస్తారని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

# అర్ధశతకంతో మెరిసిన జోన్స్.. చివరి మ్యాచ్‌లోనూ చేతులెత్తేసిన న్యూజిలాండ్




మహిళల ప్రపంచ కప్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టిన న్యూజిలాండ్ భారీ ఓటమితో టోర్నీని ముగించింది. సెమీస్ బెర్తును నిర్ణయించే కీలక పోరులో టీమిండియా చేతిలో కంగుతిన్న వైట్‌ఫెర్న్స్.. చివరి లీగ్ మ్యాచ్‌లోనూ తడబడింది. ఇంగ్లండ్ స్పిన్నర్లు అమీ జోన్స్(3-30), నాట్ సీవర్ బ్రంట్(2-31) విజృంభణతో 168కే ఆలౌటయ్యింది. స్వల్ప ఛేదనలో అమీ జోన్స్(86 నాటౌట్) అర్ధ శతకంతో మెరవగా.. టమ్మీ బ్యూమంట్ (40) దంచేసింది. వీరిద్దరిచ్చిన శుభారంభాన్ని హీథర్ నైట్(33) కొనసాగించగా.. 8 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. చివరి లీగ్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ అదరగొట్టింది. ఆస్ట్రేలియాపై ఊహించని ఓటమి నుంచి తేరుకున్న ఆ జట్టు ఆదివారం విశాఖపట్టణంలో న్యూజిలాండ్ భరతం పట్టింది. అసలే.. భారత జట్టు చేతిలో దారుణ ఓటమితో సెమీస్ అవకాశం చేజార్చుకున్న సోఫీ డెవినే బృందాన్ని మరింత కుంగదీస్తూ సూపర్ విక్టరీ కొట్టింది. తొలుత ఓపెనర్ సుజీ బేట్స్ (10) వికెట్ తీసిన లిన్సే స్మిత్ (3-30 ) కివీస్‌ను ఆదిలోనే దెబ్బకొట్టింది. జార్జియా ప్లిమ్మర్(43), అమేలియా కేర్ (35) రెండో వికెట్‌కు కీలకమైన రన్స్ జోడించి జట్టును ఆదుకున్నారు.కానీ, చార్లీ డీన్, నాట్ సీవర్ బ్రంట్(2-31), అలిసే క్యాప్సే(2-34)లు వికెట్ల వేట కొనసాగించగా వైట్ ఫెర్న్స్ మిడిలార్డర్ కుప్పకూలింది. 38.2 ఓవర్లలో 168 పరుగులకే ఆలౌటయ్యింది. స్వల్ప లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ ఓపెనర్లు టమ్మీ బ్యూమంట్(40), అమీ జోన్స్(86 నాటౌట్)లు ధనాధన్ ఆడారు. బౌండరీలతో చెలరేగిన ఈ ద్వయం.. న్యూజిలాండ్ బౌలర్లను వణికిస్తూ తొలి వికెట్‌కు 75 రన్స్ రాబట్టింది. ఈ జోడీని తహూహు విడదీసినా హీథర్ నైట్(33) అండగా.. జోన్స్ రెచ్చిపోయింది. వరుసగా రెండో అర్ధ శతకం నమోదు చేసిన తను జట్టుకు 8 వికెట్ల విజయాన్ని కట్టబెట్టింది. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

# టాస్ గెలిచిన టీమిండియా.. వర్షం ఎప్పుడు తగ్గిపోయేనో

మహిళల వన్డే వరల్డ్ కప్‌లో సెమీస్ బెర్తు దక్కించుకున్న భారత జట్టు చివరి లీగ్ మ్యాచ్‌కు వర్షం అడ్డుపడింది. ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో ఆదివారం మధ్యాహ్నం బంగ్లాదేశ్‌తో జరుగుతున్న పోరులో టాస్ పడగానే వాన అందుకుంది. కాసేపు దంచేసిన వరుణుడు కాసింత శాంతించినా.. చినుకులు మాత్రం పూర్తిగా తగ్గలేదు. దాంతో.. పిచ్‌తో పాటు ఔట్‌ఫీల్డ్ మొత్తాన్ని ప్లాస్టిక్ కవర్లలో కప్పేశారు. పరిస్థితి చూస్తుంటే.. భారత జట్టు ఇన్నింగ్స్ ఆలస్యం కావడమే కాదు ఓవర్ల కోటాపై కూడా కోత పడే అవకాశముంది. చివరి లీగ్ మ్యాచ్‌లో టాస్ గెలుపొందిన హర్మన్‌ప్రీత్ బౌలింగ్ ఎంచుకుంది. కాసేపట్లో బంగ్లా ఇన్నింగ్స్ ఆరంభం కానుంది అనుకున్న ఫ్యాన్స్‌కు చిరాకు తెప్పిస్తూ వర్షం మొదలైంది. వాన ఎప్పుడు తగ్గుతుందబ్బా? అని ఇరుజట్ల క్రికెటర్లతో పాటు స్టేడియంలోని అభిమానులు ఆకాశంకేసి చూస్తున్నారు. బంగ్లాదేశ్‌పై వన్డేల్లో మెరుగైన రికార్డే ఉంది టీమిండియాకు. ఇప్పటివరకూ 8 మ్యాచుల్లో ఆరింట భారత్ గెలుపొందగా.. ఒకటి టైగా ముగిసింది. 2023 ద్వైపాక్షిక సిరీస్‌లో ఒకేఒక మ్యాచ్‌లో బంగ్లా విజయం సాధించింది. బ్యాటింగ్‌లో దారుణంగా విఫలమవుతున్న ఆ జట్టును ఓడించడం పెద్ద కష్టమేమీ కాదు. కానీ, బౌలింగ్‌లో మరుఫా అక్తర్, షోర్నా అక్తర్ గొప్పగా రాణిస్తున్నారు. వీరిద్దరి నుంచి




ముప్పు ఎదురయ్యే అవకాశాల్ని కొట్టిపారేయలేం. ఈ మ్యాచ్‌తో ఉమా ఛెత్రీ వన్డేల్లో అరంగేట్రం చేయనుంది.

టాస్‌కు ముందు తను వైస్ కెప్టెన్ స్మృతి మంధాన నుంచి తను డెబ్యూట్ క్యాప్ అందుకుంది.

# ఛేజింగ్ అంటే రెచ్చిపోతా.. 2013 నుంచి మా జోడీ హిట్ కొడుతూనే ఉంది

రన్ మెషీన్, రికార్డ్ బ్రేకర్.. ఇలా ఎన్నో ఉపమానాలున్న విరాట్ కోహ్లీ కెరీర్‌లో క్లిష్టమైన పరిస్థితిని ఘనంగా అధిగమించాడు. సిడ్నీలో అర్ధ శతకంతో విరుచుకుపడి ఆస్ట్రేలియా పర్యటనను ముగించాడు. వరుసగా రెండు డకౌట్స్ తర్వాత.. అభిమానులను అలరించే ఇన్నింగ్స్ ఆడాడు విరాట్. సుదీర్ఘ సమయం క్రీజులో నిలిచిన కోహ్లీ.. సహచరుడు రోహిత్ శర్మతో కలిసి.. అజేయంగా జట్టును గెలిపించాడు. 74 పరుగులతో రాణించిన కింగ్ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ ఛేజింగ్ తనలోని అత్యుత్తమ ఆటను బయటకు తీసుకొస్తుందని అన్నాడు. సీడ్నీలో ఏమంత గొప్ప రికార్డు లేని విరాట్.. ఈసారి అర్ధ శతకంతో చెలరేగాడు. గతంలో ఈ వేదికపై ఏడు మ్యాచుల్లో ఒకేఒక ఫిఫ్టీతో సరిపెట్టుకున్న అతడు.. ఫామ్ అందుకుంటూ మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. మ్యాచ్ పూర్తయ్యాక కామెంటేటర్లు రవిశాస్త్రి, ఆడం గిల్‌క్రిస్ట్‌లతో మాట్లాడిన కోహ్లీ.. తన ప్రదర్శన గురించి.. రోహిత్‌తో భాగస్వామ్య బంధం గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.'సుదీర్ఘ కాలంగా అంతర్జాతీయ క్రికెట్ ఆడినా సరే.. ప్రతి మ్యాచ్ మనకు కొత్త సవాళ్లు విసురుతుంది. రెండు



డకౌట్స్ కూడా అంతే. కానీ, నేను ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. మరికొన్ని రోజుల్లో నాకు 37 ఏళ్ల వస్తాయి. అయితే.. ఛేదనకు దిగానంటే నాలోని అత్యుత్తమ ఆట ఆడుతాను. రోహిత్‌తో కలిసి జట్టును గెలిపించే భాగస్వామ్యం నెలకొల్పినందుకు చాలా సంతోషంగా ఉంది' అని కోహ్లీ వెల్లడించాడు. హిట్‌మ్యాన్‌తో భాగస్వామ్యం నెలకొల్పడం గురించి మాట్లాడుతూ.. 'మొదటి నుంచి మేము పరిస్థితిని అర్థం చేసుకున్నాం. ప్రతిసారి మేము చేసేది అదే. ప్రస్తుతం క్రికెట్‌లో అత్యంత అనుభవం కలిగిన జోడీ మాది. పెద్ద భాగస్వామ్యాలతో జట్టును గెలిపించగలమని మాకు తెలుసు. 2013లో ఆస్ట్రేలియాపైనే మా ద్వయం హిట్టైంది. ఈ దేశానికి రావడం చాలా నచ్చుతుంది. ఇక్కడ చాలా మంచి క్రికెట్ ఆడాం. భారీ సంఖ్యలో విచ్చేసి మమ్మల్ని ప్రోత్సహిoచినందుకు అభిమానులకు ధన్యవా దాలు' అని తన అనుబంధాన్ని పంచుకున్నాడు. ఆసీస్ నిర్దేశించిన 237 పరుగుల ఛేదనలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(24) ఔటయ్యాక క్రీజులోకి వచ్చిన కోహ్లీ.. రోహిత్ జతగా స్కోర్‌బోర్డును ఉరికించాడు. ఇద్దరూ చక్కని సమన్వయంతో ఆడుతూ.. స్ట్రయిక్ రొటేట్ చేస్తూ కంగారూలను విసిగించారు. క్రీజులో చురుకుగా కదిలిన రోకో.. మునపటిలా ఆడిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. ఫామ్ అందుకున్న రన్ మెషీన్ కూపర్ క్రాన్లీ ఓవర్లో సింగిల్ తీసి వన్డేల్లో 75వ అర్ధ శతకం సాధించాడు. 52 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద.. కుమార సంగక్కర పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును బద్దలు కొట్టాడీ స్టార్ క్రికెటర్. ప్రస్తుతం విరాట్ ఖాతాలో 14, 235 రన్స్ ఉండగా.. కొనసాగుతున్నాడు.

# టాస్ గెలిచిన భారత్.. మ్యాచ్ 43 ఓవర్లకు కుదింపు

మహిళల వన్డే ప్రపంచకప్ 2025 భాగంగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న ఆఖరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. వరుసగా 8 వన్డేల తర్వాత టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ టాస్ గెలిచింది. వర్షం అంతరాయం కలిగించడంతో భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్‌ను 43 ఓవర్లకు కుదించారు. పవర్ ప్లే 9 ఓవర్లు ఉండనుంది. మహిళల వన్డే ప్రపంచ కప్‌లో ఇప్పటికే సెమీ ఫైనల్‌కు అర్హత సాధించిన టీమిండియా ఆఖరి లీగ్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడుతోంది. షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్నం 2.30 గంటలకు టాస్ వేయాల్సి ఉంది. వర్షం కారణంగా 35 నిమిషాలు ఆలస్యమైంది. 3.25 గంటలకు మ్యాచ్ మొదలు కావాల్సి ఉండగా ఇంతలోనే మళ్లీ వర్షం మొదలైంది. దీంతో మ్యాచ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ మ్యాచ్‌లో వికెట్ కీపర్ ఉమా ఛెత్రి భారత్ తరఫున అరంగేట్రం చేస్తోంది. ఆమె స్మృతి మంధాన చేతుల మీదుగా క్యాప్



అందుకుంది. న్యూజిలాండ్‌తో మ్యాచ్‌లో గాయపడిన కీపర్ రిచా ఘోష్‌కు విశ్రాంతి ఇవ్వడంతో 23 ఏళ్ల ఉమాకు అరంగేట్రం చేసే అవకాశం వచ్చింది. మరోవైపు క్రాంతి గౌడ్, స్నేహ్ రాణాకు కూడా రెస్ట్ ఇచ్చారు. వారి స్థానాల్లో రాధా యాదవ్, అమన్ జ్యోత్ కౌర్ తుది జట్టులోకి వచ్చారు. భారత్ తుది జట్టు: ప్రతీక రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, జెమీమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), దీప్తి శర్మ, ఉమా ఛెత్రి (వికెట్‌కీపర్), అమన్‌జ్యోత్ కౌర్, రాధా యాదవ్, శ్రీ చరణి, రేణుకా సింగ్బంగ్లాదేశ్ తుది జట్టు: సుమైనా అక్తర్, రుబ్యా హైదర్ జెలిక్, షర్మిన్ అక్తర్, శోభనా మోస్తరీ, నిగర్ సుల్తానా (కెప్టెన్, వికెట్‌కీపర్), షోర్నా అక్తర్, రీతు మోని, రబెయా ఖాన్, నహిదా అక్తర్, నిషితా అక్తర్ నిషి, మారుఫా అక్తర్.

## వర్షం కారణంగా గంటన్నర ఆలస్యం.. 43 ఓవర్ల మ్యాచ్ ఆడనున్న బంగ్లా, టీమిండియా




మహిళల వన్డే వరల్డ్ కప్‌లో వర్షం అంతరాయాలతో విసిగిపోతున్న అభిమానులకు గుడ్‌న్యూస్. డీవై పాటిల్ స్టేడియంలో భారత జట్టు చివరి లీగ్ మ్యాచ్ మరికాసేపట్లో ప్రారంభం కానుంది. సాయంత్రం 5 గంటలకు తొలి బంతి పడనుంది. అయితే.. డక్‌వర్త్ లూయిస్ ప్రకారం ఓవర్ల కోత విధించారు అంపైర్లు. 43 ఓవర్ల మ్యాచ్ నిర్వహించనున్నారు. కాబట్టి.. పవర్ ప్లే 9 ఓవర్లకే ముగియనుంది. ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియాతో సెమీస్ ఫైట్‌కు ముందు ప్రాక్టీస్ మ్యాచ్‌గా బంగ్లాదేశ్‌తో తలపడుతోంది టీమిండియా. ఇరుజట్ల మధ్య డీవై పాటిల్ స్టేడియంలో జరుగుతున్న చివరి లీగ్ దశ పోరు టాస్ పడగానే అందుకున్న వాన దాదాపు గంటన్నర తర్వాత శాంతించింది. దాంతో.. ఊపిరిపీల్చుకున్న సిబ్బంది సూపర్ సాపర్స్ సాయంతో ఔట్‌ఫీల్డ్‌ను సిద్ధం చేస్తున్నారు. గంటన్నర సమయం వృథా అయినందున ఓవర్లను తగ్గించి ఆడిస్తున్నారు అంపైర్లు. ఇరుజట్ల కెప్టెన్లతో మాట్లాడి.. 43 ఓవర్ల మ్యాచ్ సాధ్యపడుతుందని చెప్పారు.

## విమర్శించడమే కాదు.. ప్రశంసించడమూ వచ్చు: మాజీ క్రికెటర్ శ్రీకాంత్



టీమిండియా స్టార్ బౌలర్ హర్షిత్ రాణా జట్టులో చోటు ఇవ్వడంపై మాజీ క్రికెటర్ క్రిష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే. 'గంభీర్ మనిషి' అంటూ తీవ్ర పదజాలం వాడాడు. తొలి రెండు వన్డేల్లో రాణా ప్రదర్శనపై విమర్శలు చేస్తూనే వస్తున్నాడు. అయితే మూడో వన్డేలో హర్షిత్ అద్భుతమైన స్పెల్‌తో ఆసీస్‌ను ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగు వికెట్లు తీసి సత్తా చాటాడు. దీంతో శ్రీకాంత్ కూడా ఈ సారి విమర్శడం మానేసి రాణాపై ప్రశంసల వర్షం కురిపించాడు.'తొలి రెండు వన్డేల్లో నిరాశపర్చినా.. మూడో వన్డేలో హర్షిత్ అదరగొట్టాడు. నాకు విమర్శించడమే కాదు.. ప్రశంసించడం కూడా తెలుసు. నా ప్రశంసలకు అతడు పూర్తి అర్హుడు. అతడి ఆటపట్ల చాలా సంతోషంగా ఉన్నా. అతడి ఎంపికపై నేను చాలా విమర్శలు చేశా. వాటన్నింటికీ రాణా తన బంతితో ముగింపు ఇచ్చాడు. రాణా అద్భుతంగా బౌలింగ్ చేశాడు. గత మ్యాచ్‌లో టెయిలెండర్‌గా వచ్చి పరుగులు చేశాడు. ఇప్పుడు తొలి స్పెల్ నుంచే నాణ్యమైన బౌలింగ్ చేశాడు. అతడి ఆత్మవిశ్వాసం రోజు రోజుకూ పెరిగిపోతుంది.

మూడో వన్డేలో చాలా కాన్ఫిడెంట్‌గా కనిపించాడు. అంతే దూకుడుగా నాలుగు వికెట్లు తీసి సత్తా చాటాడు. ఇందులో ఓవెన్‌ను ఔట్ చేసిన తీరు నాకెంతో నచ్చింది. ఇదే నా ఫేవరెట్ వికెట్. రాణా అద్భుతమైన బౌల్ చేశాడు.. అంతే అద్భుతంగా రోహిత్ శర్మ కూడా క్యాచ్ పట్టాడు. లైన్ అండ్ లెంగ్త్‌తో చక్కటి బౌలింగ్ వేశాడు. మరీ ఎక్కువగా షార్ట్ బంతులు వేయలేదు. అలాగే స్లో బౌలింగ్ చేయలేదని శ్రీకాంత్ వెల్లడించాడు.

## అర్జున్ అదరహో రంజీ ట్రోఫీ 2025



రంజీ ట్రోఫీ 2025 సీజన్‌లో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కొడుకు, గోవా స్టార్ ఆల్‌రౌండర్ అర్జున్ టెండూల్కర్ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చాడు. చంఢీగర్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఏకంగా వంద పరుగులు సమర్పించు( కున్నఅర్జున్.. శిమొగా వేదికగా కర్ణాటకతో జరుగుతున్న మ్యాచ్‌లో మాత్రం సత్తా చాటాడు.అర్జున్ తన బౌలింగ్‌లో కర్ణాటక టాప్ ఆర్డర్ ఒక్కసారిగా కుప్పకూలింది. గోవా తరఫున బౌలింగ్ ఎటాక్‌ను ప్రారంభించిన ఈ స్పీడ్‌స్టర్.. కర్ణాటక ఓపెనర్ నికిన్ జోస్‌ను మూడు పరుగులకే పెవిలియన్ పంపించాడు. ఆ తర్వాత వెంటనే వికెట్ కీపర్ బ్యాటర్ కృష్ణన్ శ్రీజిత్‌ను డకౌట్ చేశాడు.

అంతేకాకుండా క్రీజులో సెట్ అయిన అభినవ్ మనోహర్‌ను కూడా అర్జున్ బోల్తా కొట్టించాడు. తొలి రోజు ఆటలో12.2 ఓవర్లు బౌలింగ్ చేసిన అర్జున్ టెండూల్కర్.. మూడు వికెట్లు పడగొట్టి కేవలం 33 పరుగులే ఇచ్చాడు. అర్జున్ సూపర్ స్పెల్‌తో పాటు మరో ఫాస్ట్ బౌలర్ వాసుకి కౌశిక్ రెండు కీలక వికెట్లు తీసి గోవా జట్టును టాప్‌లో ఉంచారు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి కర్ణాటక 5 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. కాగా అర్జున్ టెండూల్కర్ 2021-2022 సీజన్ తర్వాత ముంబై నుంచి గోవాకు మారిన సంగతి తెలిసిందే.

## బంగారం కొనాలనుకునే వారికి అలర్ట్.. పసిడి ధరల్లో మళ్లీ పెరుగుదుల



గత రెండు మూడు రోజులుగా తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు నేడు మళ్లీ స్వల్పంగా పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేటి ఉయదం 6.30 గంటల సమయంలో దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర స్వల్పంగా పెరిగి రూ.1,25,560కు చేరుకుంది. 22 క్యారెట్ బంగారం ధర రూ.1,15,150కు పెరిగింది. కిలో వెండి ధర రూ.1,70,000 వద్ద ఉంది . హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ పసిడి ధర రూ.1,25,650గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,15,150కు చేరుకుంది.అంతర్జాతీయ మార్కెట్‌ల్లో ఔన్స్ బంగారం ధర 4,113 డాలర్లుగా ఉంది. ఔన్స్ వెండి ధర 54 డాలర్ల వద్ద తచ్చాడుతోంది. ఇప్పటివరకూ ఆకాశాన్నంటిన బంగారం, వెండి ధరలు ప్రస్తుతం స్థిరీకరణ దిశగా వెళుతున్నట్టు మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. అమెరికా చైనా మధ్య వాణిజ్య బంధం మెరుగయ్యే అవకాశం ఉండటంతో బంగారానికి డిమాండ్ తగ్గి అమెరికా స్టాక్స్, ప్రభుత్వ బాండ్స్‌లోకి పెట్టుబడులు మళ్లే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకూ బంగారం రేటు దాదాపు 57 శాతం మేర పెరిగి ఇన్వెస్టర్లకు కనక వర్షం కురిపించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా కేంద్ర బ్యాంకులు భారీగా బంగారం కొనుగోళ్లకు దిగడం, ఈటీఎఫ్‌లల్లోకి నిధుల వెల్లువ వంటివన్నీ బంగారం ధర పెరుగదలకు కారణమయ్యాయి.

# మెగాస్టార్ చిరంజీవిని కలిసిన తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు



తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీఎఫ్‌జేఏ) నూతనంగా ఎన్నికైన సభ్యులు నిన్న మెగాస్టార్ చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు సంస్థ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి చిరంజీవికి వివరించారు.ప్రధానంగా సినీ జర్నలిస్టుల కోసం హెల్త్ ఇన్సూరెన్స్, యాక్సిడెంటల్ పాలసీ వంటి పథకాలు అమలులో ఉన్నాయని, ప్రమాదం లేదా అనారోగ్యం సంభవించినప్పుడు తక్షణ సహాయం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని టీఎఫ్‌జేఏ సభ్యులు తెలిపారు. అలాగే భవిష్యత్తులో జర్నలిస్టుల కోసం హౌసింగ్ సొసైటీ, క్లబ్ హౌస్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నామని వెల్లడించారు.ఈ సందర్భంగా వారి కార్యక్రమాల గురించి తెలుసుకున్న చిరంజీవి అసోసియేషన్ ప్రతినిధులను అభినందిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టీఎఫ్‌జేఏ అధ్యక్షుడు వై.జె. రాంబాబు, ప్రధాన కార్యదర్శి ప్రసాదం రఘు, కోశాధికారి సురేందర్ కుమార్ నాయుడు, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను టీఎఫ్‌జేఏ తన సోషల్ మీడియా ఖాతా ఎక్స్ లో పోస్ట్ చేసింది.

# కాబోయే వాడు అందంగా లేకపోయినా ఫరవాలేదు.

తనను ఎక్కువగా అర్దం చేసుకునే వాడై ఉండాలన్న శ్రీలీల తనకు కావాల్సిన లక్షణాలు ఉన్న వ్యక్తి కలిసినప్పుడు తప్పకుండా పెళ్లి చేసుకుంటానని వెల్లడి
శ్రీలీల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. టాలీవుడ్‌లోనే కాకుండా బాలీవుడ్‌లోనూ పెద్ద సినిమాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. ప్రస్తుతం ఆమె ఆశలన్నీ పవర్ స్టార్ పవన్ కల్యాణ్‌తో నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్', రవితేజతో చేస్తున్న 'మాస్ జాతర' చిత్రాలపై ఉన్నాయి. ఒకవైపు సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ శ్రీలీల అప్పుడప్పుడు పలు షోలలో పాల్గొనడంతో పాటు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఆమె పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు కాబోయే భర్తకు ఎలాంటి లక్షణాలు ఉండాలో శ్రీలీల వివరించారు.

ప్రధానంగా తనకు కాబోయే వ్యక్తి అందంగా లేకపోయినా ఫర్వాలేదని, కానీ తనను ఎక్కువగా అర్థం చేసుకునే వ్యక్తి అయి ఉండాలని చెప్పారు. అంతేకాకుండా తన సినీ కెరీర్‌కు అతను మద్దతుగా ఉండటంతో పాటు తనను మంచిగా చూసుకోవాలని, తనతో సరదాగా ఉండాలని, అన్నింటికీ మించి నిజాయితీగా ఉండాలని తెలిపారు. ఇలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తి కలిసినప్పుడు తప్పకుండా పెళ్లి చేసుకుంటానని శ్రీలీల స్పష్టం చేశారు.తన కాబోయే భర్తకు ఉండాల్సిన లక్షణాలపై నటి శ్రీలీల ఈ విధంగా చెప్పడంతో, ఇన్ని రకాల మంచి లక్షణాలు ఉన్న వ్యక్తి ప్రస్తుత సమాజంలో దొరకడం సాధ్యమేనా అన్న సందేహాలు నెటిజన్ల నుంచి వ్యక్తమవుతున్నాయి.





# సైలెన్స్ ను వీడిన స్వయంభు

'కార్తికేయ 2' రూపంలో నిఖిల్ సిద్ధార్థకు ఎలాంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ పడిందో మనందరికీ తెలుసు. ఆ సినిమా దెబ్బకు నిఖిల్ మార్కెట్ ఒక్కసారిగా నేషనల్ లెవల్‌కు వెళ్లిపోయింది. కానీ, ఆ భారీ సక్సెస్ తర్వాత వచ్చిన '18 పేజెస్', 'స్పై' లాంటి సినిమాలు ఆ అంచనాలను అందుకోలేకపోయాయి. ముఖ్యంగా 'స్పై' డిజాస్టర్ అవ్వడంతో, నిఖిల్ తన నెక్స్ట్ స్టెప్ కోసం చాలా గ్యాప్ తీసుకున్నాడు. ఆ గ్యాప్‌లో మొదలుపెట్టిన ప్రాజెక్టే 'స్వయంభూ'. నిఖిల్ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ బడ్జెట్ ఫిల్మ్. ఒక పీరియడ్ యాక్షన్ డ్రామాగా దీన్ని అనౌన్స్ చేసినప్పుడు హైప్ మామూలుగా లేదు. కానీ, ఆ తర్వాత చాలా కాలం ఈ సినిమా నుంచి ఎలాంటి అప్‌డేట్ లేదు. దీంతో ఫ్యాన్స్ కూడా కాస్త డల్ అయ్యారు. అసలు సినిమా ఏ స్టేజ్‌లో ఉందో కూడా తెలియని పరిస్థితి. ఇప్పుడు, ఇంత లాంగ్ గ్యాప్ తర్వాత, నిఖిల్ ఒక్క పోస్ట్‌తో మళ్లీ 'స్వయంభూ'ను లైమ్‌లైట్‌లోకి తెచ్చాడు. "నా కెరీర్‌లోనే ఇది మోస్ట్ ఎక్సైటింగ్ జర్నీ. ఏదో ఎక్స్‌ట్రార్డినరీ సినిమా చేస్తున్నప్పుడు, ఓపిక చాలా ముఖ్యం అని ఈ సినిమా నాకు నేర్పింది" అంటూ ఇన్‌స్టాలో ఒక క్రిప్టిక్ పోస్ట్ పెట్టాడు. ఈ ఒక్క పోస్ట్ చాలు, ఫ్యాన్స్‌లో వైబ్రేషన్స్ స్టార్ట్ అవ్వడానికి. అసలు నిఖిల్ దేని గురించి మాట్లాడుతున్నాడు? ఆ 'అద్భుతం' ఏంటి? ఇంత ఓపిక పట్టారంటే, విషయం చాలా పెద్దదయే ఉండాలి. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, ఆ 'అద్భుతం' మరేదో కాదు.. సినిమా ఫైనల్ రిలీజ్ డేట్. ఈ సినిమా షూటింగ్ దాదాపు చివరి దశకు వచ్చేసిందని, అందుకే మేకర్స్ ఒక పర్ఫెక్ట్ రిలీజ్ డేట్‌ను లాక్ చేశారని సమాచారం. 2026, ఫిబ్రవరి 14న (వాలెంటైన్స్ డే) ఈ పాన్ ఇండియా మూవీని రిలీజ్ చేసే ప్లాన్‌లో ఉన్నారట. అందుకే నిఖిల్ లీడ్ ఇస్తూ ఈ పోస్ట్ పెట్టాడని అంటున్నారు. అయితే, ఈ డేట్‌పై ఇంకా అఫీషియల్ కన్ఫర్మేషన్ రావాల్సి ఉంది.నిజానికి 'స్వయంభూ' అనేది నిఖిల్‌కు ఒక బిగ్ టెస్ట్ లాంటిది. 'కార్తికేయ'తో వచ్చిన పాన్ ఇండియా ఇమేజ్‌ను నిలబెట్టుకోవాలంటే, ఈ సినిమా ఆ రేంజ్ మ్యాజిక్‌ను క్రియేట్ చేయాలి. అందుకే నిఖిల్ ఎక్కడా కాంప్రమైజ్ అవ్వడం లేదు. భరత్ కృష్ణమాచారి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాకు టెక్నికల్ టీమ్ సెట్టింగే వేరే లెవల్‌లో ఉంది. 'బాహుబలి', '%===%' లాంటి విజువల్ వండర్స్‌కు పనిచేసిన కె.కె. సెంథిల్ కుమార్ కెమెరామ్యాన్‌గా పనిచేస్తున్నారు.? మరోవైపు '%ఖ+ఖీ%', 'సలార్' ఫేమ్ రవి బస్రూర్ దీనికి మ్యూజిక్ ఇస్తున్నారు. ఎం. ప్రభాహరన్, రవీంద్ర లాంటి టాప్ టెక్నీషియన్స్ ప్రొడక్షన్ డిజైన్ చేస్తున్నారు. ఈ పేర్లు వింటేనే, ఇది రొటీన్ సినిమా కాదని, నిఖిల్ చెప్పినట్లు నిజంగానే ఏదో 'ఎక్స్‌ట్రార్డినరీ'గా ప్లాన్ చేస్తున్నారని అర్థమవుతోంది. ఈ టెక్నికల్ టీమ్ సపోర్ట్‌తో, 'స్వయంభూ' కనుక 'కార్తికేయ 2' రేంజ్ హిట్టయితే, నిఖిల్ పాన్ ఇండియా మార్కెట్‌లో స్ట్రాంగ్‌గా సెటిల్ అయిపోయినట్లే.



# సామ్ ఈజ్ బ్యాక్.. ఈసారి 80 లుక్‌లో!


స్టార్ హీరోయిన్ సమంత మళ్లీ కెమెరా ముందుకొచ్చేశారు. హెల్త్ ఇష్యూస్ కారణంగా కొంతకాలం లాంగ్ బ్రేక్ తీసుకున్న సామ్, ఇప్పుడు ఫుల్ ఎనర్జీతో సెట్స్‌పై అడుగుపెట్టారు. తన ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న సోలో పర్ఫార్మెన్స్ కోసం ఆమె రెడీ అయిపోయారు. 'ఖుషి' తర్వాత సమంతను మళ్లీ బిగ్ స్క్రీన్ మీద చూసేందుకు ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఇప్పుడు ఆ వెయిటింగ్‌కు తెరపడింది. నిజానికి 'యశోద' (2022) తర్వాత సమంత నుంచి ఆ రేంజ్ పవర్ ప్యాక్డ్ సోలో పెర్ఫార్మెన్స్ రాలేదు. మధ్యలో 'శాకుంతలం', 'ఖుషి' చేసినా.. ఈ ఏడాది 'శుభం'లో కేవలం గెస్ట్ రోల్‌కే పరిమితం అయ్యారు. దీంతో, ఆమె ఫుల్ లెంగ్త్ సోలో హీరోయిన్‌గా ఎప్పుడు వస్తారా అని అందరూ ఎదురుచూస్తున్నారు. ఈ గ్యాప్‌ను ఫిల్ చేస్తూ, సామ్ ఇప్పుడు ఏకంగా డబుల్ డ్యూటీతో బరిలోకి దిగారు. ఈసారి ఆమె కేవలం హీరోయిన్ మాత్రమే కాదు, ప్రొడ్యూసర్ కూడా. తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' బ్యానర్‌పై 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ఆమె స్వయంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాను సమంత చాలా ప్రెస్టీజియస్‌గా తీసుకున్నారు. ఈ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచే దీనిపై మంచి బజ్ క్రియేట్ అయింది. లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే, ఈ సినిమా షూటింగ్ ఇప్పుడు రామోజీ ఫిల్మ్ సిటీలో ఫుల్ స్వింగ్‌లో జరుగుతోంది. సమంతతో పాటు మిగిలిన స్టార్ కాస్ట్ పై కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సినిమాకు 'ఓ బేబీ' లాంటి బ్లాక్‌బస్టర్ ఇచ్చిన నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. వీరిద్దరి కాంబో రిపీట్ అవుతుండటంతో అంచనాలు స్కై లెవల్‌లో ఉన్నాయి. ఇదొక రెగ్యులర్ ఫ్యామిలీ డ్రామా కాదట. 1980ల బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఒక గ్రిప్పింగ్ క్రైమ్ థ్రిల్లర్ అని ఇండస్ట్రీ టాక్. ఈ జానర్ నందిని రెడ్డికి, సమంతకు కూడా కొత్తే. అన్నింటికంటే ముఖ్యంగా, ఈ సినిమాలో సమంత లుక్ ఇంతకు ముందు ఎవరూ చూడని విధంగా, ఆ పీరియడ్‌కు తగ్గట్టు చాలా కొత్తగా ఉండబోతోందని సమాచారం. ఒకవైపు నటిగా తనను తాను కొత్తగా ఆవిష్కరించుకుంటూ, మరోవైపు నిర్మాతగా బాధ్యతలు తీసుకుని సమంత ఈ సినిమాపై ఫుల్ ఫోకస్ పెట్టారు. చాలా గ్యాప్ తర్వాత వస్తున్న ఈ సోలో సినిమాతో సామ్ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తారో చూడాలి.

# రష్మిక నటనకు బెస్ట్ యాక్టర్ అవార్డులు వస్తాయి



నేషనల్ క్రష్ రష్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది శనివారం 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్ లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ "ట్రైలర్‌లో ఏం చూశారో అదే సినిమా. అమ్మాయిలైనా, అబ్బాయిలైనా 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా చూసి ఆ ఎమోషన్ తో బయటకు వస్తారు. హీరో దీక్షిత్, హీరోయిన్ రశ్మిక తమ నటనతో కథకు లైఫ్ ఇచ్చారు. సినిమాలో నేనూ ఒక రోల్ చేశాను. ఇది రెగ్యులర్ ఫార్మాట్ లవ్ స్టోరీ కాదు. నిజాయితీగా ఒక కథ చెప్పాలని మేమంతా ప్రయత్నించాం"అని అన్నారు. ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ "రష్మిక లేకుంటే 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమానే లేదు. దీక్షిత్ మాకు దొరికిన గొప్ప నటుడు. ఆయన టాలీవుడ్‌లో 'ది గర్ల్ ఫ్రెండ్' తర్వాత మరో పదేళ్లు వరుసగా సినిమాలు చేస్తారు. వీళ్లిద్దరు తమ నటనతో ఆకట్టుకుంటారు"అని తెలిపారు. హీరోయిన్ రష్మిక మందన్న మాట్లాడుతూ "ది గర్ల్ ఫ్రెండ్' సినిమా కథ విన్నప్పుడు ఇలాంటి లవ్ స్టోరీని ఇప్పటిదాకా మనం చూడలేదు అనిపించింది. మనందరి జీవితాల్లో ఇలాంటివి జరుగుతాయి కదా అనే ఫీల్ కలిగింది. ఇందులో భూమా అనే పాత్రలో నటించాను. కేవలం బెస్ట్ ఫ్రెండ్స్ తోనే కొన్ని మన విషయాలు షేర్ చేసుకుంటాం. అలాంటి కంటెంట్ ఉన్న మూవీ ఇది"అని తెలియజేశారు. నిర్మాత అల్లు అరవింద్ మాట్లాడుతూ "రష్మికకు ఈ సినిమాతో బెస్ట్ యాక్టర్ అవార్డులు వస్తాయి. ఈ సినిమా చూశాక దీక్షిత్ ఎంత మంచి నటుడు అనేది ఆడియెన్స్ తెలుసుకుంటారు. రష్మిక, దీక్షిత్‌తో మంచి నటనను రాబట్టాడు రాహుల్. అతన్ని చూస్తే ఇలాంటి సినిమా ఇతను చేశాడా అనిపిస్తుంది"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హీరో దీక్షిత్ శెట్టి, విద్యా కొప్పినీడి, బన్నీ వాస్, ఎస్‌కేఎన్, కృష్ణన్ వసంత్ పాల్గొన్నారు.

# ఫ్రెష్, ఎమోషనల్ లవ్ స్టోరీ



ఏకే ప్రోడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న దేవ్ పారు చిత్రం నుంచి నా ప్రాణమంత అనే పాట విడుదలైంది. సింగర్ కాలభైరవ పాడిన ఈ పాట డైరెక్టర్ కృష్ణచైతన్య చేతుల మీదుగా రిలీజ్ అయింది. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ "కాలభైరవతో కలిసి పనిచేశాను. దేవ్ పారు మూవీ ఒక ఫ్రెష్, ఎమోషనల్ లవ్ స్టోరీ. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నాను"అని అన్నారు. ప్రొడ్యూసర్ అలీఖాన్ మాట్లాడుతూ "ఈ సినిమాకు నేషనల్ అవార్డ్ విన్నర్ కాలభైరవ ఒక పాటను పాడడం విశేషం. ఆయన పాట, లిరిక్స్, మ్యూజిక్ అన్నీ యూత్‌ను ఆకట్టుకునేలా ఉన్నాయి. సినిమాలోని లవ్ స్టోరీ, ఎమోషనల్ సన్నివేశాలు, కామెడీ, ఎంటర్‌టైన్‌మెంట్ అన్నీ యూత్‌కు బాగా కనెక్ట్ అవుతాయి"అని చెప్పా రు. దర్శకుడు అఖిల్ రాజు మాట్లాడుతూ మ్యూజిక్ డైరెక్టర్ ఓషో వెంకట్ ఈ సినిమాకు అద్భుతమైన సంగీతాన్ని అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హీరో మిహాస్ రోమి, దర్శకుడు అంజి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ప్రియా పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613